ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 శనివారం 8 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన ఎస్‌బీఐ

ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఊహించిన దానికంటే ఎక్కువ లాభాలు సాధించిన ప్రభుత్వ రంగ దిగ్గజం ఎస్‌బీఐ కొత్త మైలురాయిని చేరుకుంది. బ్యాంకు తొలిసారి 100 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ మార్కును దాటింది. మన కరెన్సీలో ఇది రూ. 8.86 లక్షల కోట్లకు సమానం. ఈ ఏడాది పండుగ సీజన్ సందర్భంగా రిటైల్ కొనుగోళ్లు పెరగడంతో మెరుగైన క్రెడిట్ వృద్ధి నమోదైంది. ఇదే సమయంలో సెప్టెంబర్ నాటికి రూ. 44.20 లక్షల కోట్ల అడ్వాన్సులు, రూ. 55.92 లక్షల కోట్ల డిపాజిట్లతో కలిపి రూ. 100 లక్షల కోట్ల వ్యాపార మార్కును ఎస్‌బీఐ చేరుకుంది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# ఓట్ల కొనుగోళ్లే.. వారి వ్యూహం



- సీఎం రేవంత్, కేటీఆర్ ఇప్పుడు అదే పనిలో ఉన్నారు
- జూబ్లీహిల్స్ కాస్మోపాలిటన్ నియోజకవర్గం
- అక్కడ 'సెంటిమెంట్' కుదరదు.. బీఆర్ఎసది పగటి కలే
- రేవంత్‌రెడ్డి చేరే పార్టీల్లో ఇక మజ్లిస్ మాత్రమే మిగిలింది
- జూబ్లీహిల్స్‌లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్ల కొనుగోళ్లే కాంగ్రెస్, బీఆర్ఎసల వ్యూహమని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ ప్రక్రియ అధికార పార్టీలో ముఖ్యమంత్రి స్థాయిలో, ప్రధాన ప్రతిపక్షంలో కేటీఆర్ స్థాయిలో జరుగుతోందన్నారు. 'ఒక్కో ఓటుకు ఎంత ఇవ్వాలి? ఏ పోలింగ్ బూత్‌లో ఎంత ఖర్చు పెట్టాలి? అన్నదే ఆ పార్టీల ప్రధాన వ్యూహం. అందుకే వారు ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో డబ్బుల పంపిణీ కూడా ప్రారంభమైంది' అని తెలిపారు. దుందుడుకు భాషతోనే కేసీఆర్ అధికారంలోకి వచ్చినట్లుగా గత ఎన్నికల్లో - మిగతా2లో



## కాలేజీల బంద్ విరమణ

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వంతో చర్చలు సఫలం
- నిరసన కార్యక్రమాలన్నీ రద్దు చేసుకుంటున్నట్టు సమాఖ్య వెల్లడి
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం వేసిన కమిటీ నివేదికను త్వరితగతిన వచ్చేలా చూస్తాం
- అవసరమైన సంస్కరణలు చేపడతాం

హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకోసం ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళన ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. యాజమాన్యాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం జరిపిన చర్చలు ఫలప్రదమ య్యాయి. దీంతో విద్యాసంస్థల బంద్‌ను విరమిస్తున్నట్టు ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల సమాఖ్య (ఫతి) ప్రకటించింది. నిరసన కార్యక్రమాలన్నీ రద్దు చేసుకుంటున్నట్టు సమాఖ్య వెల్లడించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా - మిగతా2లో

## ఎలాంటి సమాచారం లేదు



- ట్రంప్ భారత పర్యటనపై కేంద్రం స్పందన
- వచ్చే ఏడాది భారత్‌ను ట్రంప్ సందర్శించవచ్చని నివేదికలు
- తమ వద్ద ఎటువంటి సమాచారం లేదన్న విదేశాంగ మంత్రిత్వ శాఖ
- ట్రంప్ పర్యటన వివరాలు తెలిసినప్పుడు పంచుకుంటామన్న రణధీర్ జైస్వాల్



## అహ్మదాబాద్ ప్రమాదానికి పైలెట్‌ను నిందించలేం

- ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం
- మీ (పుష్కరాజ్) కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు. అతడిని ఎవరూ నిందించలేరు
- విదేశీ మీడియా నివేదికలపై చింతించాల్సిన అవసరం లేదు

# వందేమాతరం ఆత్మను తొలగించారు

- 1937లో కీలక చరణాలు తీసేశారు..
- దేశ విభజనకు అదే బీజం వేసింది: ప్రధాని
- ఆ విభజన మనస్తత్వం నేటికీ సవాల్ విసురుతోంది
- వచ్చే ఏడాది నవంబరు 7 వరకు ఏడాదిపాటు ఉత్సవాలు
- ఈ మహామంత్రానికి ఎందుకు అన్యాయం చేశారో తెలుసుకోవలసిన అవసరం నేటి తరానికి ఉంది

3






# ఢిల్లీ ఏటీసీ క్రాష్!

- 800కు పైగా విమానాలు ఆలస్యం.. పలు సర్వీసులు రద్దు
- ముంబై, బెంగళూరు తదితర ఎయిర్‌పోర్ట్‌లపైనా ప్రభావం
- రోజంతా విమానాశ్రయాల్లోనే ప్రయాణికుల పడిగాపులు
- సాంకేతిక సమస్య తలెత్తిందంటున్న విమానయాన అధికారులు
- ఏటీసీ సిస్టమ్‌పై సైబర్ దాడి జరిగి ఉండొచ్చంటున్న నిపుణులు
- వారం నుంచే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌పై 'జీపీఎస్ స్పూఫింగ్' దాడి
- అయినప్పటికీ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోని ప్రభుత్వ వర్గాలు
- ఇండో-పాక్ సరిహద్దుల్లో ఇదే సమస్య తలెత్తితే ఏంటని ప్రశ్నలు

3లో

# కేటీఆర్, కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్



- హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటోంది ఆ ఇద్దరే: సీఎం రేవంత్
- బీఆర్ఎస్ హయాంలో చేసిన ఒక్క అభివృద్ధి పని చూపండి?
- వారు కట్టిన సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్‌లతో ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా?
- హైదరాబాద్‌కు డ్రగ్స్ వచ్చేలా చేసిందే కేటీఆర్..
- వారి బాగోతాలు బయటపడతాయనే హైడ్రా, ఈగల్‌ను అడ్డుకుంటున్నారు
- కాళేశ్వరంపై సీబీఐ ఎఫ్ఐఆర్ కూడా ఎందుకు నమోదు చేయడం లేదు?
- జూబ్లీహిల్స్‌లో ఒక్క ఓటు ఇవ్వండి.. నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా
- జూబ్లీహిల్స్ ఓటర్లకు సీఎం పిలుపు

హైదరాబాద్

'జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలవడానికి ఒక్క ఓటు ఇవ్వండి.. హైదరాబాద్‌ను ఎలా అభివృద్ధి చేస్తానో చేసి చూపిస్తా.. నగర అభివృద్ధిని బ్యాడ్ బ్రదర్స్ (కేటీఆర్, కిషన్‌రెడ్డి) అడుగడుగునా అడ్డుకుంటున్నారు. 2004%-%14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వంలో, 2014%-%2023 మధ్య బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని జూబ్లీహిల్స్ ప్రజలు బేరీజు వేసుకుని ఓటు వేయండి'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఓఆర్ఆర్, విమానాశ్రయం, నగరానికి కృష్ణా-గోదావరి తాగునీరు, నాలెడ్జి సెంటర్, ఐటీ, ఫార్మా.. ఇలా అన్నీ కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయని తెలిపారు. గత రెండేళ్ల తమ పాలనలో 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి సీఎం శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుల ఇళ్లముందు సీసీటీవీలు పెట్టి చూడడానికి, ఫోన్‌ట్యాపింగ్ కోసం బీఆర్ఎస్ హయాంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీఎం విమర్శించారు. 'కుమారుడు సీఎం కావటం కోసం వాస్తు బాగాలేదని సచివాలయాన్ని కూల్చారు. విలాసవంతమైన జీవితం - మిగతా2లో

# బాలికల పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి
ని సస్పెన్షన్ చేయాలని ఆదేశం.
పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి.
ఎఫ్ ఆర్ ఎస్ ను సక్రమంగా వినియోగించాలి.
:సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 7 :** సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం తో పాటు , పాఠశాలలో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు . పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు . ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా



చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

# యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

పలు వివాహ వేడుకలకు హాజరు...
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్. నవంబర్ 07. ప్రభాత సూర్య:** యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ సితార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడుతూ... నేటి యువత అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. అనంతరం శంషాబాద్ లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నెంబర్ 2 లో మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరి రావు సోదరుడి కుమార్తె వివాహానికి, అలాగే చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వివిఎం గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ నాయకులు పెద్ద గోని రాఘవేందర్ గౌడ్ బామ్మర్ది



ఈదులకంటి సంపత్ వివాహానికి, తంగడపల్లి రోడ్డు లోని కళాశ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన తెలంగాణ జానపద గాయకుడు సుక్క రాంనర్సయ్య సోదరుడి వివాహ మహోత్సవం వంటి



పలు శుభ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బత్తుల విప్లవ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

స్కాలర్ షిప్, ఫీజురీయింబర్స్మెంట్ విద్యార్థుల హక్కు
ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 7 :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అందోల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం వద్ద 880 మంది విద్యార్థులతోని పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు. ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్ల ఫీజురియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా ? కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి




యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు.దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి ఉందని ఉందని తెలిపారు. విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన చేస్తూ ఉంటే , విద్యార్థులు,ప్రజలు సంపూర్ణంగా మాకు మద్దతు తెలియజేస్తూ మీ పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని విద్యార్థులకు నాయకులకు ధైర్యం చెబుతూ పోరాటాలను కొనసాగించాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు



తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా మంత్రిగా దామోదర్ రాజనర్సింహ ఉమ్మడి మెదక్ జిల్లా నుండి మంత్రి గా ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లే విధంగా మంత్రులు ప్రయత్నం చేయాలని, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా చేయాలని ఆకాంక్షించారు. లేనియెడల 10వ తేదీ రోజున సచివాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అందోల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నాని, నిఖిల్ శంకర్,ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు,శ్రీనివాస్ , నర్సింహులు, రాజు,రాకేష్, సందేశ్, నాయకురాలు, మమత , కవిత, అనిత, మల్లేశ్వరీ, అఖిల్, నవనీత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి విముక్తికి సోషలిజమే మార్గం



ప్రపంచ ప్రజల చూపు ఎర్రజెండా వైపు
దేశానికి కేరళ వామపక్ష ప్రభుత్వమే ఆదర్శం
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మానిక్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 7:**ప్రపంచములోనే మొదటి సోషలిస్టు ప్రభుత్వ స్థాపనను, దోపిడీ లేని సమసమాజ నిర్మాణానికి మార్గం చూపింది సోవియట్ రష్యా అక్టోబర్ మహా విప్లవం అని, ప్రపంచానికి దోపిడీ లేని సమాజం సాధ్యమని ఆచరణాత్మకంగా రుజువు చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మానిక్ అన్నారు. కొండాపూర్ మండల కేంద్రంలో "అక్టోబర్ మహా విప్లవం - సోషలిజం ఆవశ్యకత" పైన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అతిమేల మానిక్ హాజరయ్యారు.దఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ "శాంతి భూమి ఆహారం", "అన్ని అధికారాలు సోవియట్‌లకే" 1917 నవంబర్ 26న సోషలిస్టు విప్లవం విజయం సాధించిందని అన్నారు. అక్టోబర్ విప్లవం ప్రపంచవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు, వలస వ్యతిరేక పోరాటాలు జరిగాయని అన్నారు. "తత్వవేత్తలు ప్రపంచాన్ని వివిధ రూపాల్లో విశ్లేషించారు అసలు సంగతి దాన్ని మార్చటమే." కార్ల్ మార్క్స్ అన్నాడు. లెనిన్ శాస్త్రీయంగా ప్రధాన సాధనం అని మార్క్స్ ఎంగెల్స్‌లు చెప్పిన సిద్ధాంతాన్ని రష్యాలో లెనిన్ కార్యరూపం దాల్చించా సోషలిస్టు ప్రభుత్వం తీసుకున్న మార్పులు యుద్ధం నుండి రష్యాను తప్పించడం రైతులకు భూమి పంపిణీ "దున్నేవానికి భూమి"కార్మిక నియంత్రణకు చట్టబద్ధత బ్యాంకులు, రైల్వేలు, పరిశ్రమలు ప్రభుత్వ అధీనంలోకి ఉచిత విద్య, ఆరోగ్య సేవలు రాజ్యాంగం స్త్రీలకు సమాన హక్కులు, కార్మిక రక్షణ కల్పించ బడ్డాయని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు విఫలం కాలేదని అన్నారు.




పెట్టుబడిదారీ విధానం చరిత్రలో శాశ్వతం కాదని అన్నారు. సోషలిజమే ప్రత్యామ్నాయమని అక్టోబర్ మహావిప్లవ స్ఫూర్తి మానవాళి మనుగడకు నిర్మాణానికి అవసరమైన మార్గం అని అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ సంక్షోభాల పుట్ట అని, పరిష్కారం చూపలేదని అన్నారు. దోపిడీ లేని వ్యవస్థ సోషలిజం ప్రత్యామ్నాయమని అన్నారు. ప్రపంచ ప్రజల చూపు ఎర్రజెండా వైపు ఉండొస్తుందని అన్నారు. దేశానికి కేరళ వామపక్ష ప్రభుత్వమే ఆదర్శమని అన్నారు. విద్యా, వైద్యం,అక్షరాస్యత సాధించి పేదరికం లేని దేశంలోని మొదటి రాష్ట్రంగా కేరళ రాష్ట్రం ఘన కీర్తి సాధించింది అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం ఎర్ర జెండా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య జిల్లా నాయకులు అశోక్ మండల కమిటీ సభ్యులు బాబురావు,ప్రవీణ్ నాయకులు శివకుమార్, ప్రశాంత్,రాజు, రమేష్ శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో స్థానిక వెంకటేశ్వర గార్డెన్ లో చౌటుప్పల్ మండలం మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊదరి రాకేష్ మాదిగ సోదరి కవిత వివాహ వేడుక జనగాం గ్రామానికి చెందిన గొందిగళ్ళ శ్రీకాంత్ తో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలం పత్రిక విలేకరులు డాక్టర్ ఆర్.బి.రాములు,బోయ అనిల్,గోసుకొండ లింగయ్య,గొసుకొండ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోరిల్లా అనుకొని కోతులు పరుగో...పరుగు..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్07:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా కోతుల బెడద కారణంగా (ప్రజలు)పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.దీంతో మున్సిపాలిటీ లోని 6, 7 వ వార్డులకు చెందిన కొంతమంది మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్ వద్దకు వెళ్ళి మొర పెట్టుకున్నారు.దీంతో ఆయన సమస్యను పరిష్కరించడానికి ఒక ప్రయత్నం చేశారు.గొరిల్లా లాంటి ఒక తొడుగు (మాస్క్) తీసుకు వచ్చి ఒక మనిషికి తొడిగించి శుక్రవారం ఉదయం 6, 7 వార్డులలో అతన్ని తీసుకొని తిరిగాడు దీంతో కోతులు పరుగో పరుగు అంటూ పరుగు తీస్తూ పట్టణ సమీపంలో ఉన్న రాయా రావు చెరువు వైపు వెళ్లిపోయాయి. నయీముద్దీన్ చేసిన ఈ ప్రయత్నం వల్ల కోతులు పట్టణం నుండి బయటకు వెళ్ళి పోవడంతో కాలని వాసులు సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా కోతుల బెడద నుండి విముక్తి కలిగించినందుకు నయీముద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ బిక్షపతి,మాజీ ఎంపీ టి సి సత్యం గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :07** సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరమని స్థానిక ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు,అన్నారు.అనారోగ్యం తో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని ఆమె అన్నారు, అన్నారు.అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా కౌడిపల్లి మండలం లోని తునికి, పిల్లికుంట తాండా కి చెందిన వారికి మంజూరైన ?1,66,000/-ఒక్క లక్ష అరవై ఐదు వేల రూపాయల చెక్కులను శుక్రవారం లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సునితారెడ్డి హైదరాబాద్ మాదాపూర్ లోని ఆమె నివాసంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు యువ నాయకులు శివంపేట మండలం కొంతనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మధుకర్ రెడ్డి , కాట్రోత్ శంకర్ పిల్లికుంట తాండా మాజీ ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు దళావత్ రవి,కాట్రోత్ రాములు, గేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.ద

## రోడ్డు ప్రమాదంలో పల్వనూర్ కి చెందిన బిటెక్ విద్యార్థి మృతి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 7 :** రోడ్డు ప్రమాదంలో పల్వనూర్ గ్రామానికి చెందిన బిటెక్ విద్యార్థి గొల్ల వంశీ(22) మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గురువారం అర్ధ రాత్రి తెల్లవారుతే శు క్రవారం నాడు 12:50 నిమిషాలకు ఈ సంఘటన చోటుచేసుకుంది. వంశీ తన మోటార్ సైకిల్ కి పెట్రోల్ పోయించుకోవడానికి వెళ్ళాడని కుటుంబ సభ్యులు చెప్పారు. 15 నిమిషాల తర్వాత, పాల్వనూర్ చౌరస్తాలో దౌల్తాబాద్ వైపు నుండి వస్తున్న ఒక కొత్త లారీ నంబర్ ఏపీ 23 టీసీ 37 డ్రైవర్ తన లారీని అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి వంశీని ఢీకొట్టాడు. వంశీతో పాటు వెనుక సీటులో ఉన్న వేణు కూడ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో వంశీ అక్కడికక్కడే తలకు, కాళ్ళకు తీవ్ర రక్త గాయాలై



మరణించాడు. వెనుక సీటులో ఉన్న వేణు అలియాస్ శ్రీనుకు తలకు, ఎడమ భుజానికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. అతన్ని వెంటనే 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుండి వేరే ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. ఈ విషయం వినగానే, మృతుని కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి వెళ్ళారు. పల్వనూర్ గ్రామ గేటుకు ఎదురుగా, దౌల్తాబాద్ నుండి సంగారెడ్డికి వెళ్లే బి.టి. రోడ్డుపై వంశీ రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్నా కొడుకును చూసి సోక సంద్రంలో మునిగి పోయాడు మృతిని తండ్రి. ఈ సంఘటనతొ పల్వనూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వందేమాతర గీతానికి 150 ఏళ్లు.

ఈ గేయంలో ప్రతి పదం దేశభక్తి ఇమిడి ఉందన్న కలెక్టర్.
ఈ గీతం మనదేశ ఐక్యత, సౌభ్రాతృ త్వానికి ప్రతీక.
ఈ గీతం ద్వారా విద్యార్థులు దేశ సేవ స్ఫూర్తిగా తీసుకోవాలి.
ఈ గేయాన్ని ఆలోచించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత బలపడతాయి.
:సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 7** :వందేమాతర గీతాన్ని మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅథిదిగా పాల్గొని , విద్యార్థులతో కలిసి సామూహికంగా గీతాని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## స్టేషన్ ఘన్పూర్ నియెజకవర్గ బీసీ జేఏసీ కన్వీనర్ గా

మాజీ పిఎసి చైర్మన్ గట్టు రమేష్ గౌడ్



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 07( ప్రభాత సూర్య )**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి బీసీ జేఏసీ నాయకుల సమావేశం నియోజకవర్గ కేంద్రం గౌడ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిసిసంక్షేమసంఘం రాష్ట్ర నాయకులు, గాండ్ల దేవెంజర్, జిల్లా నాయకులు గడ్డం రాజు, కన్నబోయిన రవి యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షులు, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆదేశానుసారం, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ స్థాయి కమిటిని ఎన్నుకోవటం జరిగింది. నియెజకవర్గ కన్వీనర్ గా గట్టు రమేష్ గౌడ్ ఎక్స్ పిఎసి చైర్మన్, కో కన్వీనర్ గా పెసరు సారయ్య ముదిరాజ్,అంబటి కిషన్ రాజు, పొన్న శ్రీనివాస్ జేఏసీ, గట్టు శ్రీను బంగ్లా,మేకల మల్లేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే రోజులు బీసీలకు విద్య ఉద్యోగ ఉపాధి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధించేవరకు పోరాటం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి




బొమ్మరబోయిన కేశవులు

**నల్గొండ నవంబర్ 7 ప్రభాత సూర్య** హైదరాబాద్ లో ఏ ఎన్నికలు వచ్చినా ఓటింగ్ శాతం తక్కువ ఉంటున్నదనీ, చదువుకున్న వారు ఓటు వేసేందుకు దూరంగా ఉంటున్నారన్న అభిప్రాయం ఉంది. ప్రజల్లో ఉన్న ఈ అభిప్రాయాన్ని తొలగించేందుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చక్కని అవకాశం అని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఉప ఎన్నికలలో తమ ఓటును సద్వినియోగం చేసుకుని వంద శాతం ఓటింగ్ నమోదు చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లోని ఓ కళాశాలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన రౌండ్ టేబుల్ , సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికలు కీలకం అని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఎంతో వ్యయ ప్రయాసలతో నిర్వహించే ఎన్నికల విషయంలో ఓటు హక్కు వినియోగించుకునే బాధ్యత పౌరులుగా మన పైన ఉందన్నారు. ఓట ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం ఎక్కువ నమోదు అవుతుండగా, పట్టణ ప్రాంతాలలో ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాలలో తక్కువ ఓటింగ్ శాతం నమోదవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకుని ఓటింగ్ శాతం పెంచేందుకు కృషిచేద్దం అని పిలుపునిచ్చారు. పోలింగ్ రోజు ఓటు హక్కును వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో అక్రమాలు, ప్రలోభాలకు గురిచేస్తున్న, తాఈలాలు పంపిణీ చేస్తున్న, డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నా సీ- విజిల్ యాప్ లో పిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర చారి , జగదీష్ , విఠల్ , విమల, శాంతి ప్రియ, శ్రీ లక్ష్మి, తండు సోనీ , శ్యామల , కళ్యాణి, గంగాభవాని, శ్రావణి, విజయశాంతి, రమాదేవి, నిరంజన్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్హెచ్ జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

### సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు
### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల :** ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిని పరిశీలించిన 32 జిల్లా సమాఖ్యల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుఐడీఓసీలో సమావేశం. రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు యూని ఫామ్స్, సిద్ధవుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల యూనిఫామ్స్,ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వస్త్ర ఉత్పత్తి పరిశీలన:సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవు తున్నాయని వివరించారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## 10, 11 తేదీల్లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

**హైదరాబాద్ :** తెలంగాణ జూనియర్ పంచాయతీ కార్యదర్శి పోస్టులకు సంబంధించిన కీలక అప్డేట్ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేయనున్న పోస్లుకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నవంబర్ 10, 11 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఖైరతాబాద్లోని కమిషన్ కార్యాలయంలో ఆయా తేదీల్లో నిర్వహించనుంది. ఈ మేరకు సంబంధిత వివరాలతో ప్రకటన జారీ చేసింది. పంచాయతీ కార్యదర్శుల ఎంపికలో భాగంగా ఈ రెండు రోజుల పాటు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ వెల్లడించింది. సర్టిఫికేట్ వెరిఫికేషన్కు హాజరయ్యే అభ్యర్థులు తమతోపాటు రాత పరీక్ష హాల్ టికెట్, పదో తరగతి, ఇంటర్, డిగ్రీల సర్టిఫికెట్లు, ఒకటో తరగతి నుంచి 7వ తరగతి చదివినట్లు ధ్రువీకరించే లోకల్ సర్టిఫికెట్, ప్రభుత్వ ఉద్యోగులైతే నో అబ్జక్షన్ సర్టిఫికెట్.. సర్వీస్ సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులు తీసుకెళ్లాలి. ఒరిజినల్ పత్రాలతోపాటు జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకెళ్లవల్సి ఉంటుంది. ఈ మేరకు అభ్యర్థులకు సూచనలు జారీచేస్తూ ప్రకటనలో పేర్కొంది. కాగా 2019లో కోర్టు వివాదాల నేపథ్యంలో స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన అభ్యర్థులను తొలగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వారితో పాటు కొత్తగా ఎంపికైన 172 మందికి కూడా సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. ఈ మేరకు అభ్యర్థులు గమనించవల్సి ఉంది.

## వెయ్యేళ్ళు వర్ధిల్లు

పులిపాటి విద్యాసంస్థల అధినేత దంపతులకు తెలుగు రాష్ట్ర జనత విశేష్
వాసవిమాత ముద్దు బిడ్డ పులిపాటికి అభిమానుల ఆత్మీయత శుభాకాంక్షల వెల్లువ
ఖమ్మం ఆర్యవైశ్యల ఆణిముత్యం డాక్టర్ పులిపాటి, పద్మప్రియల వివాహ మహోత్సవ సంబురం





**ఖమ్మం(సూర్య ప్రతినిది)** ఆకలితో అలమటించే వారికి పట్టెడన్నం పెట్టి విద్యను అభ్యసించే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ కష్టం ఉన్నచోట ఆ కష్టానికి తీర్చే మానవ రూపంలో ఉన్న దేవుడు అని నిరుపేదల మోములో వెలుగులు నింపుతూ లక్షలాదిమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసి సమాజంలో సామాజిక తత్వవేత్తగా నిగర్విగా..సౌమ్యుడుగా రాజకీయనేతగా విద్యావేత్తగా స్వచ్ఛంద సేవా తత్పరుడిగా సేవా సంస్థల పేరుతో అనేక సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తూ రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో ఏమాత్రం తీసిపోని వారు ఉన్నారంటే వారే మన తెలంగాణ ముద్దుబిడ్డ. ఇంతకు వారెవరో చెప్పనే లేదు కదు. ఇంకెవరండి...మన డాక్టర్ పులిపాటి ప్రసాదే... నిరుపేద విద్యార్థుల మోముల్లో విద్యా కుసుమాలు పూయి చిన మహోన్నత వ్యక్తి మన పులిపాటి.. ఆర్యవైశ్యుల ఆణిముత్యం కూడా ఈయనే.. ఇహ పర లోకాలలో పుణ్య ప్రాప్తి లభించాలని భావించే వ్యక్తిగా అన్నార్ధులు తమ సహాయార్థం కోసం వచ్చిన వారికి అండగా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారంలో అన్నగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిలుస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇంతకీ పులిపాటి ప్రసాద్ గురించి ప్రస్తావన ఎందుకు వస్తుందనే కదా మీ సందేహం. తన వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా ఖమ్మం పురవీధులన్నీ సామాజిక సేవలలో అన్నదానాలు పండ్లు పంపిణీ. రక్త దాన కార్యక్రమాలు ఇతర వినోద కార్యక్రమాలు అంబరానంటాయి. డాక్టర్ పులిపాటి ప్రసాద్ – పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కనకదుర్గ మాత ఆశీర్వచన దర్శనం కోసం వెళ్లగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆత్మీయులు, అభిమానులు ఆయన వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తన విద్యా సంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు సైతం తమ చైర్మన్, తమ విద్య సంస్థల అధినేత వెయ్యేళ్ళు వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు. సామాజిక సేవల సందర్భాన్ని విద్యార్థులు కనులారా వీక్షించి ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్ లో ముమ్మరం చేయాలని తమ విద్యారంగం పట్ల ఉన్నత ప్రమాణాలతో తమను అభివృద్ధి వైపు నడిపించే విధంగా కృషి చేయాలని తమ చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ పద్మప్రియలు ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వెలసిల్లాలని విద్యార్థులు సైతం భగవంతుని కోరుకున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతంలో గల పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లో తన అభిమానులు విద్యార్థులు ఉద్యోగ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి తన బాస్ చల్లంగా ఉండాలంటూ ఆశీర్వచనాలు దీవెనలు ప్రార్థనలతో పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ ప్రాంగణం మురిసిపోయింది. పులిపాటి ప్రసాద్ విద్యాసంస్థల అధినేత ఖమ్మం పుర సమితి మహాత్మా గాంధీ ఫౌండేషన్ ఖమ్మం పౌరసమితి ఆధ్వర్యంలో పులిపాటి ప్రసాద్ పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుకలు ఉదయం 8.30 నిమిషములకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఘనంగా పూజలు జరిగి ఆశీర్వచనం పొంది కనకదుర్గా మాతా దీవెనలకోసం పయనమయ్యారు. ఉదయం 9.30 నిమిషములకు మామిళ్లగూడెం వినాయక ఆలయం లో ఆయన అభిమానులు పూజలు నిర్వహించారు 11.10 డా పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు గల మాతృశ్రీ కావ్యా హాస్పిటల్ ప్రాంగణంలో గల పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేశారు..11.45నిమిషములకు . పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు పౌరసమితి మహాత్మాగాంధీ పౌండేషన్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేయించడం జరిగింది దానికి అధిధులుగా కూరాకుల నాగభూషణం సతీమణి తో ఆశీస్సులు అందించడం జరిగినది కొంకిమళ్ళ మృత్యుంజయరావు కొదుమూరు మోహన్ రావు వాసవి క్లబ్ మామిల్లగూడెం అధ్యక్షులు పుల్లారావు ఆర్యవైశ్య సంఘం కొదుమూరు భద్రయ్య, చెలపాటి నరసింహారావు, అరవింద కుమార్, కృష్ణ ప్రసాద్, ఐలయ్య తదితరులు హాజరయ్యారు. 12. ?50 నిమిషములకు ముస్తఫా నగర్ నందు గల దుర్గాభవాని వృధశ్రమం నందు పోతినేని వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు జానిపాషా చక్రవర్తి ఖాసీం బి ఫార్మసి ప్రిన్సిపాల్ రామకృష్ణ పారామెడికల్ ప్రిన్సిపాల్ ప్రతాప్ బీఎస్సీ నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్వేత మరియు పులిపాటి విద్యాసమస్థల నాన్ టీచింగ్ టీచింగ్ బృందం హాజరయ్యారు. 3.00 గంటలకు నిరుపేదలకు వస్త్ర దానం, సాయంత్రం 5 గంటలకు పులిపాటి గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూట్ అడ్మిన్ ఆఫీసర్ నీరజ , ఇంచార్జ్ ప్రవణ్య ,చైతన్య ,మై హోమ్ గోల్డ్ హాస్టల్ నందు విద్యార్థులకు అంత్యాక్షరి , ఆటల పోటీలు నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ చేయి చి విద్యార్థులకు రుచికరమైన భోజనం ఏర్పాటుచేశారు. పురస్కారాలు అవార్డులుడాక్టర్ పులిపాటికి అవార్డుల పంట ఇటీవల ఈసామాజిక సేవకుడికి జీ తెలుగు అచీవర్స్ అవార్డ్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పురస్కారం నటుడు రచయిత తనికెళ్ళ భరణి ప్లే బ్యాక్ వాద్యతలు చేపట్టడం వాటి రాజకీయాల్లో సింగర్ మంగ్లీ రికార్డ్ హోల్డింగ్ మౌంటెనీట్ కజావర్ పూర్ణ పాల్గొన్నారు. సేవలకు ఉత్తమ పురాస్కారాలెన్నో కరోనా మహన్నది ప్రపంచాన్ని వణికించిన సమయంలో చ్యాక్ పులిపాటి ప్రసాద్ తెగువ మారి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది నుంచి సరుపేద ప్రజానీకానికి 18 లక్షలను వచ్చింది నిత్యావన విస్తువులు మందులను పంపిణీ చేశారు. అలాగే తను సర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 71 నుండి నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి రాయితీ విధానం మేర ఫీజులను తగ్గించరం. మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు. రాజకీయ అరంగేట్రం చేసిన తొమనాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్వారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన సన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యరు రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి వైనన్ గా విద్యార నియమించింది. క్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ ఎంపిక వేయగా ఖమ్మం జిల్లాలో గురుతర బాధ్యతను మోసే అవకాటు వారు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయంలోనే గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం డాక్టర్. పులిపాటి. సందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో ఎన్టీఆర్ యువ సేవ సంఘం లో పని చేసి అత్యుత్తమ ఫలితాలు మన పులిపాటికి దక్కాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి పేషీలో ఉన్న ఎన్టీఆర్ భద్రతా మండలికి చైర్మెన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి ప్రసాద్ డైరెక్టర్ గా వ్యవహరించాడు. శాసనసభ స్పీకర్ చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసుకునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్. జిల్లా జడ్డలను ఈ మహోన్నత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. అన్న జాగృతి సంస్థ పేరట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన గుర్తింపు లభించింది.

# సంపాదకీయం

## ట్రంప్‌కు షాక్ ఇచ్చిన జోహ్రాన్ మమ్దాని

ప్రపంచ దేశాల్లో మార్పు తథ్యం అనిపిస్తున్నది. అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీయ పదవులు అధిరోహిస్తున్న నేపథ్యంలో ఇది మరింత బలపడుతోంది. ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ– అమెరికన్లు విజయాలు సాధించడం, అమెరికాలో 44 లక్షలకు పైగా ఉన్న భారతీయ వంశీయుల రాజకీయ ప్రభావం పెరుగుతున్నదనే సంకేతాలు ఇస్తోంది. అత్యంత ప్రధానంగా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని విజయం సాధించి నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 34 ఏళ్ల వయసులో, ఒక శతాబ్దం తరువాత న్యూయార్క్‌కు అత్యంత యువ మేయర్‌గా ఆయన నిలవనున్నారు. ఉగాండా భారతీయ మూలాల తల్లిదండ్రులకు జన్మించిన మమ్దాని, గృహ వసతి, వలసదారుల హక్కులు, ప్రజారవాణా వంటి అంశాలపై పనిచేసినందుకు సిద్ధపడుతున్నారు. ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై జోహ్రాన్ చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాడు ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగారు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్‌గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరును చరిత్ర పుటల్లో లిఖించాడు. జోహ్రాన్ చిన్నవయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే వారు. మతతత్వశక్తులపై నిరసనలు తెలియచేసారు. భారత్‌లో రామ్ మందిర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, గాజాలోని ముస్లింలపై దాడులను నిరసన వ్యక్తం చేసారు. జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. ఈ కుటుంబం జోహ్రాన్‌కి ఐదేళ్లప్పుడు దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతనవాదులు కారు' అని చెప్పాడు. జోహ్రాన్ బదులిస్తూ మేము బుద్ధిమంతులం, తెలివిపరులమని తెలియజేసారు. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాడు. ఎన్నో చేదు అనుభవాలు అతనికి ఎదురయ్యాయి. 'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రాలు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాలపట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు గ్లామర్‌గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూడని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పటి నుండి అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారు. భారతదేశం, ఇజ్రాయెల్, పాలస్తీనా వంటి ప్రపంచ రాజకీయ అంశాలపై ఆయన వ్యక్తపరచిన అభిప్రాయాలు కొంత వివాదాస్పదంగా మారాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మమ్దాని పాలన శైలి, స్థానిక సమస్యలపై ఆయన ప్రాధాన్యత, రాబోయే కాలంలో ప్రధానంగా గమనించబడనుంది. ఇదిలా ఉండగా, వర్జీనియా రాష్ట్రంలో ఘజాలా హష్మీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికై ఆ రాష్ట్రంలో తొలి ముస్లిం, దక్షిణాసియా మూలాల నాయకురాలిగా చరిత్ర సృష్టించారు. 61 ఏళ్ల డెమొక్రాట్ నాయకురాలు హష్మీ, 54%కు పైగా ఓట్లు సాధించారు. ఆమె తన లెజిస్లేచర్‌గా పనిచేసిన కాలంలో ప్రజా విద్య, ఓటు హక్కులు, ఆరోగ్య సేవలు, పర్యావరణ సంరక్షణ అంశాలపై చురుకుగా పని చేశారు. అలాగే, ఓహియో రాష్ట్రం సిన్సినాటి నగర మేయర్‌గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన 2021లో తొలి ఆసియా మూలాల మేయర్‌గా ఎన్నికై, ఈసారి రిపబ్లికన్ ప్రత్యర్థిని ఓడించి రెండోసారి బాధ్యతలు కొనసాగిస్తున్నారు. ప్యూరవాల్ తల్లి టిబెటన్ శరణార్థి కాగా, తండ్రి పంజాబీ. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అమెరికన్ నగరాలు, రాష్ట్రాలలో భారతీయ మూలాల నాయకులు ఎదగడం, వలసదారుల కృషి, విద్య, సామాజిక సేవల రంగాలలో వారి బలమైన పాత్రను ప్రతిబింబిస్తోంది. ఈ నాయకుల ఎదుగుదల, అమెరికా రాజకీయ వ్యవస్థ పైనేకాక ప్రపంచ సమగ్రత వైపు సాగుతున్నదనే సంకేతాన్ని ఇస్తున్నది. మమ్దాని న్యూయార్క్ నగర పాలనలో అడుగుపెడుతుండగా, హష్మీ వర్జీనియా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ప్యూరవాల్ తన రెండో పదవీకాలాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ముగ్గురు నాయకుల పాలనా నిర్ణయాలు రాబోయే సంవత్సరాల్లో మరింత ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి. రాబోయే రోజుల్లో మెరుగైన పౌరసమాజం మూలస్తంభాలైన సామాజిక సమగ్రత, సోషలిజం, ప్రజాస్వామ్యం వైపు ప్రపంచం కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్



అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం, ప్రతి సంవత్సరం నవంబరు 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతోంది. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాల సూచిక పాత్రను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 200లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపు కుంటాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ ఎక్స్-రే కనుగొన్న నవంబర్ 8 వ తేదీనే రేడియాలజీ దినోత్సవం జరపాలని 2011, నవంబరు 28న చికాగోలో జరిగిన రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా వార్షిక సమావేశంలో మూడు వ్యవస్థాపక సంఘాలు నవంబరు 8వ తేదీని అధికారికంగా ధృవీకరించాయి. అలా రాంట్జెన్ ఎక్స్-రేను కనుగొన్న రోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుప బడుతోంది. సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగంమైన19 వ శతాబ్దంలో రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యాలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెప్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్ట్రాస్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్ట్రాస్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డ్ లతో పని చేశాడు.ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.

రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్–కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్–కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కి మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు.

# గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు



20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 – 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందాడు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఇతడు వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవాడు. ఇతనికి ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి. కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవాడు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివాడు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివాడు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశాడు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నాడు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్స్‌లోని మొపెయి విశ్వ విద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నాడు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించాడు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చాడు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. 1943–1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించాడు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఇతడు ముఖ్య కారకుడు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నాడు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించాడు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నాడు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగాడు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నాడు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. ఇతడు తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించాడు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నాడు. ఇతడు జాతీయోద్యమం లో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర" లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించాడు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం, భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్‌అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్మ, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్, ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943%–44), విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా.ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశాడు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందాడు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యుస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించాడు.

## చిత్తశుద్ధి లేని రిజర్వేషన్ రాజకీయాలు

రాష్ట్రంలో మరోసారి బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఊపందుకుంటోంది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ తామే నిజాయితీగా బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని రాజకీయ పార్టీలు పోటీపడుతుండగా బీసీ సంఘాలు కూడా తామే చిత్తశుద్ధితో పోరాడుతున్నట్లు ఢంకా బజాయిస్తున్నాయి. మరి వాస్తవానికి ఈ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ సాధ్యమవుతుందా?రాజ్యాంగంపై అవగాహన ఉన్న వారు ఇది సాధ్యం కాదని సమాధానమిస్తున్నారు అలాంటప్పుడు ఇంత తతంగం ఈ పార్టీలు ఎందుకు చేస్తున్నట్లు? రిజర్వేషన్ల పేరుతో ప్రజల మధ్య విభేదాలు ఎందుకు పెంచుతున్నట్లు? సామాజికంగా వివక్షకు గురవుతున్న, ఆర్థికంగా వెనుబాటుతనంలో ఉన్న ప్రజలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు భారత రాజ్యాంగం రిజర్వేషన్ల సౌకర్యం కల్పిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) తగినంత ప్రాతినిధ్యం లేని ఏ వెనుకబడిన తరగతి పౌరులకైనా రిజర్వేషన్లు అందించే అధికారం రాష్ట్రానికి ఉంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించే ప్రమాణాలు మతం ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉండాలని రాజ్యాంగం సూచిస్తుంది. అయితే రిజర్వేషన్ల సౌకర్యాన్ని రాజకీయ పార్టీలు తమ ఓట్ల రాజకీయాల కోసం స్వార్థంతో ఉపయోగించుకుంటుండడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కోర్టు పలు సందర్భాలలో మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వకూడదని స్పష్టంగా చెబుతున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ పేరుతో, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ, ముస్లిం రిజర్వేషన్లు పెంచుతూ ప్రజలలో రిజర్వేషన్‌పై లేనిపోని ఆశలు రేకెత్తించడం ఎంతవరకు సమంజసం? రాజ్యాంగ విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఆమోదించమని పార్టీలతో పాటు కుల సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని దూషించడం కరెక్టేనా? ఈ పార్టీలకు బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ గెలిస్తే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని వాగ్దానం చేసినా ఏ ఒక్క బీసీ కులసంఘం కూడా తమ పార్టీకి ఎందుకు మద్దతివ్వలేదనే బీజేపీ నాయకుల ప్రశ్నకు సమాధానం ఇస్తారా? కాంగ్రెస్ పార్టీ నిజంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి అసలైన బీసీలకు న్యాయం చేస్తుందా.. బీసీలు సంబర పడవచ్చా? అనే విషయాన్ని పరిశీలిస్తే, సామాజికంగా వెనుకబడిన హిందూ బీసీలకు రిజర్వేషన్లు ఎంత శాతం పెరిగినట్లు? రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న వీరికి పెరిగిన 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం బీసీ కులాలకు కేటాయిస్తే, ఇక మిగిలింది 32 శాతం.

# నగరంలో 'వేర్‌మాట్' ఎక్స్‌పో ప్రారంభం

హైదరాబాద్

దక్షిణ భారతదేశంలో గిడ్డంగులు, లాజిస్టిక్స్, మెటీరియల్ హ్యాండ్లింగ్ రంగాల్లో వ్యాపార అవకాశాలు, పరిశ్రమ భాగస్వామ్యాలను ఒక వేదిక పైకి తీసుకురావడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో 'వేర్‌మాట్ 2025' ఎక్స్‌పో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మిడాస్ టచ్ ఈవెంట్స్ అండ్ ట్రేడ్ ఫెయిర్స్ డైరెక్టర్ డీ వివేకానందన్ మాట్లాడుతూ వేర్వేరు రంగాల పరిశ్రమలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన 'వేర్‌మాట్' (వేర్‌మాట్ – వేర్ హౌసింగ్, మెటీరియల్ హ్యాండిలింగ్ ఎక్స్‌పో) 6వ ఎడిషన్ ఈరోజు ప్రారంభించామని, 9వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. కోయంబత్తూరు, చెన్నైల్లో అత్యంత విజయవంతంగా ఐదు ఎడిషన్లు నిర్వహించిన తర్వాత ఈసారి పారిశ్రామికంగా, సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో మొదటిసారి నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఆగస్టు 2025లో కోయంబత్తూర్లో జరిగిన ఎడిషన్‌కు పది వేల మందికి పైగా సందర్శకులు, 125 ఎగ్జిబిటర్లు హాజరయ్యారన్నారు. ఈ ప్రదర్శనలో నీల్‌కమల్, కియోన్, టీవీఎస్, లుగాంగ్, జుంగ్‌హేయిన్‌రిచి, హాల్ వంటి ప్రముఖ బ్రాండ్లు తమ ఫోర్లిఫ్ట్లు, మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాలు ప్రదర్శించడంతో పాటు అమ్మకాలు కూడా నిర్వహించాయని తెలిపారు. సప్లై చైన్, గిడ్డంగులు, లాజిస్టిక్స్, స్టోరేజ్ రంగాల్లో పెరుగుతున్న పెద్ద మార్కెట్లను ఇంకా ఎవరూ పూర్తిగా అన్వేషించలేదన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకునే సమయం వచ్చిందన్నారు. అందుకే హైదరాబాద్ వచ్చామన్నారు. హైదరాబాద్ ప్రస్తుతం కృత్రిమ మేధ, ఆటోమేషన్, స్మార్ట్ మెటీరియల్ హ్యాండ్లింగ్ టెక్నాలజీలను అర్థం చేసుకుంటూ, స్టోరేజ్ స్పేస్ ఆప్టిమైజేషన్ విషయంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ ఎక్స్‌పో ఎంఎస్‌ఎంఈ, స్థానిక పరిశ్రమలకు, ప్రాంతీయ మార్కెట్ ఎదుగుదలకు మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈసారి చార్మినార్ నగరంలో జరుగుతున్న వేర్‌మాట్ ఎక్స్‌పోకు ఆరు వేల మందికి పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. సుమారు 200 కంపెనీలు దేశీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయని చెప్పారు. కొనుగోలు, అమ్మకాల పరంగా కొత్త వ్యాపార ఒప్పందాలు, పెట్టుబడులు వచ్చే



అవకాశం ఉందని తెలిపారు. ఈ ఎక్స్‌పోలో వ్యాపార యజమానులు, ప్రొక్యూర్‌మెంట్ నిపుణులు, లాజిస్టిక్స్ మేనేజర్లు, పరిశ్రమ నిర్ణయాధికారులు వేలాది మంది అర్హత కలిగిన సందర్శకులను కలుసుకునే అవకాశం ఉందన్నారు. గిడ్డంగులు, లాజిస్టిక్స్ రంగానికి చెందిన వారు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించుకునే ఒక వేదికగా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ఎక్స్‌పోలో వందకు పైగా ప్రదర్శకులు ఈ క్రింది విభాగాల్లో తాజా ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. అవి.. గిడ్డంగుల నిర్వహణ, స్టోరేజ్ సొల్యూషన్స్, మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాలు, లాజిస్టిక్స్, సప్లై చైన్ టెక్నాలజీలు, రవాణా, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలు ఉన్నాయన్నారు. అత్యాధునిక యంత్రాలు, ఆటోమేషన్, స్మార్ట్ వేర్‌హౌస్ సొల్యూషన్స్ లైవ్ డెమోస్, దేశవ్యాప్తంగా వచ్చిన బయర్స్, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొక్యూర్‌మెంట్ హెడ్‌లతో బీ2బీ నెట్‌వర్కింగ్ అవకాశాలు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ రంగాల్లో కొత్త ధోరణులు, సాంకేతిక పరిణామాలపై జ్ఞాన మార్పిడి సెషన్‌లు కలవన్నారు. భారతదేశంలో ప్రధాన లాజిస్టిక్స్, గిడ్డంగుల హబ్‌గా హైదరాబాద్ వేగంగా ఎదుగుతుందన్నారు. ఈ ఎక్స్‌పో ద్వారా కొత్త మార్కెట్లను పరిశీలించటం, వ్యాపార భాగస్వామ్యాలు నిర్మించటం, ఉత్పాదకత, సామర్థ్యాలు, వృద్ధిని పెంచే ఆధునిక సాంకేతిక పరిష్కారాలను ప్రత్యక్షంగా అనుభవించటం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో ప్రధాన విభాగాలు.. గిడ్డంగుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాలు, స్టోరేజ్ %ಡ% ర్యాకింగ్ సొల్యూషన్స్, లాజిస్టిక్స్ ఆటోమేషన్ %ಡ% రోబోటిక్స్, ఇంట్రాలాజిస్టిక్స్, స్మార్ట్ ఇన్నోవేషన్స్, గిడ్డంగుల డెవలపర్లు, ప్యాకేజింగ్ %ಡ% లేబెలింగ్ ఫర్ లాజిస్టిక్స్, సప్లై చైన్ భద్రత, రక్షణ, ఇండస్ట్రియల్ జనసెట్లు %ಡ% పవర్ సొల్యూషన్స్, కమర్షియల్ వాహనాలు %ಡ% రవాణా వ్యవస్థలు కలవన్నారు. ఈ ఎక్స్‌పోకు రావాల్సిన ప్రధాన పరిశ్రమలు, వృత్తి వర్గాలు ఏమిటంటే, గిడ్డంగుల నిర్వాహకులు, 3పీఎల్, 4పీఎల్, 5పీఎల్, లాజిస్టిక్స్ సంస్థలు, రిటైల్, ఈ-కామర్స్ ప్రొక్యూర్‌మెంట్ హెడ్‌లు, తయారీ సంస్థలు, ఎంఎస్‌ఎంఈలు, ఇన్‌ఫ్రా కన్సల్టెంట్లు, కోల్డ్ చైన్ %ಡ% రిఫ్రిజిరేటెడ్ లాజిస్టిక్స్, ప్రభుత్వ సంస్థలు, ప్రణాళికాధికారులు, ఆర్కిటెక్టులు, కన్సల్టెంట్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, ఆటోమొబైల్, ఆటో పార్ట్స్ పరిశ్రమ, కన్‌స్ట్రక్షన్ కంపెనీలు, డిస్ట్రిబ్యూషన్, ఫ్రైట్ సర్వీస్ కంపెనీలు, కార్గో, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలు, దిగుమతిదారులు, ఎగుమతిదారులు, పోర్టులు, రైల్వేలు, విమానాశ్రయ లాజిస్టిక్స్ సంస్థలు, సప్లై చైన్ నిర్వహణ సంస్థలు అన్నారు. హైదరాబాద్ నగరం అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ప్రపంచ స్థాయి ఈ-కామర్స్ సంస్థల ప్రధాన కార్యకలాపాల కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దీంతో అధునాతన గిడ్డంగులు, లాజిస్టిక్స్, సప్లై చైన్ సేవలకు డిమాండ్ ఏర్పడిందన్నారు. నగరం ఫార్మా, ఐటీ రంగాలు భారీ స్థాయిలో సప్లై చైన్ సేవలపై ఆధారపడుతున్నాయన్నారు. దీని కారణంగా మెటీరియల్ హ్యాండ్లింగ్, వేర్‌హౌసింగ్, లాజిస్టిక్స్ సొల్యూషన్లకు డిమాండ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్, దక్షిణ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ మార్కెట్‌కు ప్రధాన గేట్వేగా పని చేస్తుందన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్, ఒరాకిల్ వంటి ప్రసిద్ధమైన ఐటీ దిగ్గజాల ప్రధాన కార్యాలయాలు, ఆర్%ಡ%డీ కేంద్రాలు ఉన్నాయన్నారు. దీంతో స్మార్ట్ వేర్‌హౌసింగ్, ఆటోమేషన్, రోబోటిక్స్, కృత్రిమ మేధ ఆధారిత సప్లై చైన్ పరిష్కారాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. భారతదేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్‌లో హైదరాబాద్ టాప్ రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తోందని తెలిపారు. తక్కువ బ్యూరోక్రసీ, సౌకర్యవంతమైన విధానాలు, పెట్టుబడులకు అనుకూలమైన ఆర్థిక వాతావరణం ఈ నగరానికి ఉన్న ప్రత్యేకత అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కలదన్నారు. నగరంలోని అన్ని పరిశ్రమ కేంద్రాలకు సులభమైన రహదారి, రైలు అనుసంధానం ఈ నగరాన్ని పారిశ్రామిక కార్యకలాపాలకు, గిడ్డంగుల అభివృద్ధికి అనువైన కేంద్రంగా నిలబెట్టాయని తెలిపారు.

# ఢిల్లీ ఏటీసీ క్రాష్!

న్యూఢిల్లీ

అది దేశ రాజధాని ఢిల్లీ. ప్రతి రోజూ వేలాది మంది రాజకీయ నాయకులు, విదేశీ ప్రతినిధులు అక్కడికి వచ్చి వెళ్తుంటారు. నగరంలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐ) దేశంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్ట్. అలాంటి విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)పై సైబర్ దాడి జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీ ఏటీసీలో శుక్రవారం ఉదయం తలెత్తిన సాంకేతిక సమస్యతో 800కు పైగా విమానాల రాకపోకలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడింది. పలు విమానాలను అధికారులు రద్దు చేశారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో తలెత్తిన ఈ సమస్యతో ముంబై, బెంగళూరు వంటి మెట్రో సిటీల్లోని ఎయిర్‌పోర్ట్‌ల విమాన సర్వీసులుపైనా ప్రభావం పడింది. మొత్తంగా వేలాది మంది ప్రయాణికులు గంటలపాటు విమానాశ్రయాల్లోనే పడిగాపులు పడాల్సి వచ్చింది.




**అసలేం జరిగింది?**

ఢిల్లీ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థలో సాంకేతిక సమస్య తలెత్తడంతో శుక్రవారం ఉదయం నుంచి దాదాపు 800కి పైగా విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వేలాది మంది ప్రయాణికులు ఐజీఐలో చిక్కుకుపోగా.. ముంబై, బెంగళూరు సహా ఉత్తర భారత్‌లోని లక్నో, జైపూర్, చండీగఢ్, అమృత్‌సర్ సహా అనేక విమానాశ్రయాలు సైతం ప్రభావితమయ్యాయి. ఢిల్లీ విమానాశ్రయ రన్‌వేపై పార్కింగ్ ప్రదేశం లేని కారణంగా శుక్రవారం సాయంత్రం బయల్దేరాల్సిన పలు విమానాలను ఎయిర్‌లైన్స్ సంస్థలు రద్దు చేశాయి. ఏటీసీకి విమానాల రాకపోకల షెడ్యూల్‌ని తయారు చేసే ఆటో ట్రాక్ సిస్టమ్(ఏటీఎస్)కు ఆటోమేటిక్ మెసేజ్ స్విచ్చింగ్ సిస్టమ్(ఏఎంఎస్ఎస్) డాటాను అందజేస్తూ ఉంటుంది. అయితే ఈ సిస్టమ్ పనిచేయకపోవడంతో ఏటీసీకి విమాన షెడ్యూల్స్ ఆటోమేటిక్‌గా అందట్లేదని అధికారిక వర్గాలు తెలిపాయి. దీంతో ఏటీసీ సిబ్బంది మ్యాన్యువల్‌గా విమానాల షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారని, ఫలితంగా పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్టు పేర్కొన్నాయి.

**వారం రోజులుగా నకిలీ అలర్ట్స్**

ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోని విమాన జీపీఎస్ సిగ్నల్స్‌లో గడిచిన వారం రోజులుగా నకిలీ అలర్ట్స్ తరచూ కనిపిస్తున్నాయి. ఈ ప్రక్రియను 'జీపీఎస్ స్పూఫింగ్'గా పిలుస్తారు. ఈ ప్రక్రియలో విమాన పైలట్లు తప్పుడు నావిగేషన్ సిగ్నల్స్ అందుకోవడం, ల్యాండింగ్ సమయంలో గందరగోళపరిచే హెచ్చరికలు రావడం జరుగుతూ ఉంటుంది. నకిలీ జీపీఎస్ ద్వారా విమానాలను దారి మళ్లించడం, నిజమైన శాటిలైట్ సిగ్నళ్లను అడ్డుకోవడం ఈ స్పూఫింగ్ లక్ష్యం. ఇటువంటి ఘటనలు గడిచిన వారం రోజులుగా ఢిల్లీకి 100 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్నట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వర్గాలు వెల్లడించాయి. స్పూఫింగ్ అనేది ఓ రకంగా సైబర్ దాడి లాంటిదేనని నిపుణులు చెప్తున్నారు. గత వారం తాను ఆరు రోజులపాటు విధుల్లో ఉన్నప్పుడు అనేకసార్లు తనకు జీపీఎస్ స్పూఫింగ్ ఎదురైందని ఓ పైలట్ వెల్లడించారు. ఓసారి ఢిల్లీ విమానాశ్రయంలో విమానాన్ని ల్యాండింగ్ చేస్తున్న సమయంలో కాక్‌పిట్ సిస్టమ్ మీద ఓ అలర్ట్ మెసేజీ కనిపించిందని.. ముందున్న దారిలో ముప్పు ఉన్నట్లు ఆ అలర్ట్ హెచ్చరించిందని ఆయన గుర్తు చేశారు. అయితే అటువంటిదేదీ అక్కడ జరగలేదని వివరించారు.

**ముందు చూపు లేని కేంద్రం**

జీపీఎస్ స్పూఫింగ్ అనేది ఓ రకంగా సైబర్ దాడి లాంటిదే. నేవిగేషన్ సిస్టమ్స్‌ని తప్పుదారి పట్టించేందుకు అబద్ధపు సిగ్నల్స్‌ని ఇది పంపుతూ ఉంటుంది. సాధారణంగా వీటిని శత్రు సేనలకు చెందిన డ్రోన్లు, విమానాలను ధ్వంసం చేయడానికి యుద్ధ రంగంలో ఉపయోగిస్తుంటారు. అయితే, గడిచిన వారం రోజులుగా ఢిల్లీ విమానాశ్రయంలోని ఏటీసీ సిస్టమ్ ఈ స్పూఫింగ్‌బారిన పడుతున్నది. అయినప్పటికీ, కేంద్రప్రభుత్వం ఆధీనంలోని విమానయాన శాఖ ఉన్నతాధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ, జీపీఎస్ స్పూఫింగ్ సమస్యను ముందుగానే పరిష్కరించి ఉంటే.. ఇప్పుడు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఈ పరిస్థితి ఉండేది కాదని అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో ప్రస్తుతం జరిగిన స్పూఫింగ్.. ఇండో-పాక్ సరిహద్దుల్లోని వైమానిక స్థావరాల్లో జరిగితే పరిస్థితి ఏమిటని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అప్రమత్తంగా ఉండాల్సిన కేంద్రం.. పట్టనట్టు వ్యవహరించడంపై మండిపడుతున్నారు.

**సైబర్ దాడేనా??**

ఏటీసీ, ఏఎంఎస్ఎస్ వ్యవస్థలో సాంకేతిక సమస్య అని అధికారులు చెప్తున్నప్పటికీ, ఇది సైబర్ దాడి కావొచ్చని వైమానిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏటీసీకి ఆటోమేటిక్ షెడ్యూల్‌ను అందజేసే ఏఎంఎస్ఎస్ వ్యవస్థలో సాంకేతిక సమస్యలు ఏర్పడటం అరుదుగా జరుగుతుందని, ఏదైనా సైబర్ దాడి జరిగితేనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతాయని నిపుణులు చెప్తున్నారు. ఢిల్లీ ఏటీసీపై సైబర్ దాడి జరిగే అవకాశాన్ని కొట్టిపారేయలేమని, వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఈ అనుమానాలను బలపరుస్తున్నాయని ఓ ప్రైవేటు ఎయిర్‌లైన్స్ అధికారి పేర్కొన్నారు.

## వందేమాతరం ఆత్మను తొలగించారు

న్యూఢిల్లీ

జాతీయ గేయం 'వందేమాతరం' స్వాతంత్ర్య సంగ్రామానికి గొంతుకగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. స్వాతంత్ర్యానంతరం జాతి నిర్మాణానికి మహామంత్రమైందని చెప్పారు. దురదృష్టవశాత్తూ అలాంటి పాట ఆత్మను తొలగించారని.. కీలక చరణాలను తీసివేసి రెండింటినే ఉంచారని కాంగ్రెస్ పార్టీని పరోక్షంగా విమర్శించారు. ఇదే దేశవిభజనకు బీజం వేసిందన్నారు. ఆ విభజన మనస్తత్వం నేటికీ సవాల్ విసురుతోందని తెలిపారు. అక్షయ నవమిని పురస్కరించుకుని 1875 నవంబరు 7న బంకించంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రాశారు (ఆయన నవల 'ఆనందమఠ్'లో ఉన్న ఈ పాట తొలుత 'బంగదర్శన్' పత్రికలో దర్శనమిచ్చింది). ఈ గేయం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కేంద్రప్రభుత్వం శుక్రవారం నుంచి వచ్చే ఏడాది నవంబరు 7 వరకు ఏడాదిపాటు ఉత్సవాలు నిర్వహించనుంది. వాటిని ప్రధాని శుక్రవారం ఢిల్లీలో ప్రారంభించారు. ఈ మహామంత్రానికి ఎందుకు అన్యాయం చేశారో తెలుసుకోవలసిన అవసరం నేటి తరానికి ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. 'వందేమాతరం అన్ని కాలాలకూ ఉపయుక్తం. మన శత్రువులు ఉగ్రవాదం ద్వారా భారత భద్రతపై దాడికి సాహసించినప్పుడు.. నవభారతం పది ఆయుధాలు ధరించిన దుర్గగా రూపాంతరం చెందడాన్ని (ఆపరేషన్ సిందూర్) యావత్ ప్రపంచం చూసింది. వందేమాతరం మనకు సరికొత్త స్ఫూర్తిని, నూతనోత్తేజాన్ని ఇస్తుంది. ఇది పదమే కాదు.. మంత్రం.. శక్తి.. ఓ కల.. సంకల్పం' అని తెలిపారు. బ్రిటిషవారు భారత్‌ను వెనుకబాటుదేశంగా, తక్కువ స్థాయి కలిగిన దేశంగా చిత్రించాలని చూశారని.. కానీ వందేమాతరంలోని మొదటి పంక్తే.. ఈ తప్పుడు ప్రచారాన్ని బదాబదలు చేసిందని చెప్పారు. దేశాన్ని కేవలం భౌగోళిక రాజకీయ సంస్థగా చూసేవారికి.. దేశాన్ని తల్లిగా భావించడం విస్మయం కలిగించవచ్చు. కానీ భారత్ భిన్న దేశం. ఇక్కడ తల్లి బిడ్డకు జన్మనిస్తుంది.. పోషిస్తుంది.. తన పిల్లలు ప్రమాదంలో ఉంటే.. దుర్మార్గాన్ని సంహరిస్తుంది. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరిన తొలి దేశంగా భారత్ ఖ్యాతినార్జించినప్పుడు.. నవభారతం అంతరిక్షంలోని మారుమూలలకూ వెళ్లినప్పుడు.. ప్రతి భారతీయుడూ గర్వంతో వందేమాతరం అని నినదించాడు. మన ఆడపిల్లలు అంతరిక్షం నుంచి క్రీడల వరకు అన్ని రంగాల్లో అగ్రస్థానానికి చేరినప్పుడు.. వారు గగనతలంలో యుద్ధవిమానాలను నడుపుతున్నప్పుడు.. మనందరం వందేమాతరం అని సగర్వంగా అంటున్నాం' అని చెప్పారు.

**వందేమాతరాన్ని మోసింది కాంగ్రెస్సేఆర్ఎస్ఎస్, బీజేపీ ఆ ఊసే ఎత్తలేదు: ఖర్గే**

భారత జాతి ఆత్మను మేల్కొలిపిన వందేమాతరం గేయాన్ని సగర్వంగా భుజాన వేసుకుని మోసింది కాంగ్రెస్ పార్టీయేనని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మాత్రం దానిని ఆలపించకుండా దూరంగా ఉన్నాయని ఆరోపించారు. జాతీయవాదానికి స్వయంప్రకటిత సంరక్షకులుగా ఇవి తమను తాము ప్రకటించుకుంటాయని... కానీ ఈ రెండూ ఎప్పుడూ ఆ గేయాన్ని ఆలపించలేదని శుక్రవారం ఓ ప్రకటనలో స్పష్టంచేశారు. 1896లో కలకత్తాలో అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు రహంతుల్లా సయానీ అధ్యక్షతన జరిగిన పార్టీ మహాసభల్లో.. ఠాగూర్ మొదటిసారి వందేమాతరం పాటను ఆలపించారని ఖర్గే తెలిపారు. 1937లో కాంగ్రెస్ పార్టీనే వందేమాతరాన్ని జాతీయ గేయంగా గుర్తించిందన్నారు. "వందేమాతరాన్ని, 'జనగణ మన'ను ఏనాడూ తమ శాఖల్లో గానీ, కార్యాలయాల్లో గానీ పాడని ఆర్ఎస్ఎస్, బీజేపీ.. జాతీయవాదానికి సంరక్షకులుగా చెప్పుకొంటున్నాయి" అని ఎద్దేవాచేశారు.

## ఎలాంటి సమాచారం లేదు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది భారతదేశాన్ని సందర్శించవచ్చనే వార్తలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ విషయమై తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, ట్రంప్ భారత పర్యటనకు వస్తారన్న ప్రకటనపై తమకు సమాచారం లేదన్నారు. ఒకవేళ వివరాలు తెలిస్తే మీడియాకు తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు. శ్వేతసౌధంలో విలేకరులతో ట్రంప్ మాట్లాడుతూ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో చర్చలు బాగా జరుగుతున్నాయని చెప్పారు. త్వరలోనే భారత్‌లో పర్యటించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించిందని అన్నారు. మోదీ తన స్నేహితుడని, ఇద్దరం ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటున్నామని ఆయన వెల్లడించారు. భారత్‌లో పర్యటించాలని మోదీ తనను ఆహ్వానించారని, త్వరలోనే పర్యటన తేదీని ఖరారు చేస్తామని ట్రంప్ తెలిపారు. మోదీ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. తప్పకుండా తాను భారత్‌కు వెళతానని ట్రంప్ స్పష్టం చేశారు..

## భూ లావాదేవీలకు బ్లాక్‌చైన్ టెక్నాలజీ.. కేంద్రానికి సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ

మన దేశంలో ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్ల ప్రక్రియ అత్యంత సంక్లిష్టంగా ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దేశంలోని న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ వివాదాల్లో 66 శాతం మేరకు స్థిరాస్తుల వివాదాలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా ఆస్తి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సులభంగా మార్చడానికి బ్లాక్‌చైన్ టెక్నాలజీ వంటివాటిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. వలస పాలకుల కాలం నాటి చట్టాలు ఇప్పటికీ అమలవుతున్నాయని గుర్తు చేసింది. ప్రస్తుతం ఆస్తి లావాదేవీలు గందరగోళంగా, వివాదాలకు ఆస్కారం కల్పించే విధంగా ఉంటున్నాయని పేర్కొంది. ఓ కేసులో ఇచ్చిన తీర్పులో ఈ వ్యాఖ్యలు చేసింది.

## అహ్మదాబాద్ ప్రమాదానికి పైలెట్‌ను నిందించలేం

న్యూఢిల్లీ



అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించి.. పైలెట్‌ను నిందించలేమంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ ప్రమాదంలో మరణించిన ప్రధాన పైలెట్ సుమిత్ సభర్వాల్ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. కేంద్రం, డీజీసీఏలకు నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఓ భవనంపై కూలిపోవడంతో ప్రధాన పైలెట్ సుమిత్ సహా 260 మంది మృతి చెందారు. దీనిపై కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు జరిపి ప్రమాదానికి కారణాలు తేల్చాలంటూ సుమిత్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్, భారత పైలెట్ల సమాఖ్య సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వీటిపై విచారణ చేపట్టిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిల ధర్మాసనం.. 'ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం. మీ (పుష్కరాజ్) కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు. అతడిని ఎవరూ నిందించలేరు. విదేశీ మీడియా నివేదికలపై చింతించాల్సిన అవసరం లేదు. పైలెట్ తప్పిదం కారణంగానే ప్రమాదం జరిగిందని దేశంలో ఎవరూ భావించడం లేదు. ప్రాథమిక దర్యాప్తులో ఇద్దరు పైలెట్ల మధ్య జరిగిన సంభాషణ మాత్రమే బయటికొచ్చింది' అని పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డీజీసీఏ, ఇతర అధికారులకు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# కేటీఆర్, కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్

-మొదటిపేజీ తరువాయి

కోసం బుల్లెట్ ప్రూఫ్ అద్దాలతో బాత్‌రూమ్ కట్టించుకున్నారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం కూలిపోయింది. ఒక్క ఎకరాకూ నీళ్లు ఇవ్వలేదు. ఈ నాలుగింటితో ప్రజలకు ఏమైనా ఒరిగిందా? లక్షల మందికి ఐటీ కొలువులు రావడానికి ఐటీఐఆర్‌ను మన్మోహన్ సర్కారు ఇస్తే.. దానిని రద్దు చేసింది మోదీ, కేసీఆర్. వాళ్ల పదేళ్ల పాలనలో మెట్రో విస్తరణకు ఎందుకు ప్రయత్నించలేదు? ఎల్అండ్‌టీ కంపెనీని కమీషన్ల కోసం బ్లాక్ మెయిల్ చేసిందే కేసీఆర్, కేటీఆర్. హైదరాబాద్‌ను గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందే కేటీఆర్. ఆయన బావమరిది ఇచ్చిన పార్టీలో కొకైన్ సేవించి దొరికిన విషయం నిజం కాదా? పాఠశాలల వద్ద గంజాయి చాక్లెట్లు విచ్చలవిడిగా దొరికేలా చేసిందే కేటీఆర్. చెరువులను, ప్రభుత్వ స్థలాలను హైడ్రా కాపాడుతుంటే.. తమ ఆక్రమణలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతో అసలు దానిని లేకుండా చేయడానికి యత్నిస్తున్నారు. 'ఈగల్'డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతుంటే దానిని కూడా అడ్డుకుంటున్నారు.

రూ.16 వేల కోట్ల మిగులు, రూ.69 వేల కోట్ల అప్పుతో కేసీఆర్‌కు రాష్ట్రాన్ని అప్పగిస్తే.. 10 ఏళ్లలో ఆయన రూ.8.11 లక్షల కోట్ల అప్పుచేసి మాకు అప్పగించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను దేని కోసం ఖర్చు చేశారో చెప్పాలి. హైదరాబాద్ నగర ప్రజల కోసం పరితపించిన పీ జనార్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనేవారు. ఇప్పుడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కేటీఆర్, కిషన్‌రెడ్డిని బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్‌పై చార్జిషీట్ వేయడానికి, అరెస్టు చేయడానికి గవర్నర్ అనుమతినివ్వడం లేదు. కాళేశ్వరంపై సీబీఐ ఇప్పటివరకు కనీసం ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదు? కాళేశ్వరం మొత్తంపై విచారణ చేయమనండి.. ఎవరు వద్దన్నారు?'అని సీఎం ప్రశ్నించారు.

**ఓఆర్ఆర్‌ను పల్లీ, బఠానీల్లా అమ్మేశారు..**

ఔటర్ రింగ్ రోడ్డును పల్లీ, బఠానీల మాదిరిగా రూ.7.5 వేల కోట్లకు అమ్మేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'మెట్రో విస్తరణ, గోదావరి జలాల తరలింపు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్ రాకుండా అడ్డుపడుతున్నారు. మేము వరంగల్, ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టులు మంజూరు చేయించాం. బేగంపేట ఎయిర్‌పోర్టు కింద నుంచి అండర్‌పాస్ నిర్మించనున్నాం. కొత్తగూడెం



విమానాశ్రయం కోసం ప్రయత్నిస్తున్నాం. 2034 వరకు మాకు అవకాశమిస్తే.. 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపేలా ప్రణాళిక వేస్తున్నాం. డ్రైపోర్టు, గ్రీన్‌ఫీల్డ్ హైవే, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు తెచ్చాం.

బీఆర్ఎస్ పాలనలో తెచ్చిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఒక్క ప్రాజెక్టునైనా చూపండి? నగరాభివృద్ధిపై బ్యాడ్ బ్రదర్స్‌తో చర్చించడానికి నేను ఎక్కడైనా సిద్ధమే. మూసీ ప్రాజెక్టుకు ఎందుకు అడ్డుపడుతున్నారు? కిషన్‌రెడ్డి ఎందుకు కేటీఆర్‌కు లొంగిపోయారు? 645 చెరువులకుగాను 44 చెరువుల్లో బీఆర్ఎస్ నేతలు ఆక్రమణలకు పాల్పడి నిర్మాణాలు కట్టి అమ్మేశారు. 127 చెరువులను పాక్షికంగా ఆక్రమించారు. హైడ్రాతో ఎక్కడైనా పేదలకు అన్యాయం జరిగితే ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. నగరంలో భారీ వర్షాలు పడినా ఈసారి ఎక్కడా ముంపు సమస్య రాకుండా చేశాం. భారీగా సంపాదించుకుని చెల్లెలు ఎక్కడ వాటా అడుగుతుందోనని బయటకు పంపించిన వ్యక్తి కేటీఆర్'అని సీఎం విమర్శించారు.

**ప్రతి ఎన్నిక ప్రతిష్టాత్మకమే..**

సాధారణ ఎన్నికైనా.. ఉప ఎన్నికైనా తమకు ప్రతీది ప్రతిష్ఠాత్మకమేనని సీఎం అన్నారు. 'ప్రతి ఎన్నికల్లోనూ నా ఎన్నిక మాదిరేగానే పోరాడుతా.. ఏ ఎన్నికైనా నా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగానే చూస్తా. హుజూరాబాద్, నాగార్జునసాగర్, మునుగోడు.. ఎన్నిక ఏదైనా సరే.. దానికి బాధ్యత వహిస్తా. నవీన్ యాదవ్‌ను రౌడీ అంటున్నారు. ఎవరు రౌడీ? దీపావళి పండుగ రోజు గంజాయి కొట్టేవాడు రౌడీ అవుతాడా.. పేదోళ్లకు అండగా నిలబడేవాడు రౌడీ అవుతాడా? అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే మీ ఏడుపు ఏంది? నేను సచివాలయానికి రావట్లేదని హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. సచివాలయంలో చేయాల్సినవి అక్కడ చేస్తున్నాం. కమాండ్ కంట్రోల్ సెంటర్ మా తాతదా? క్యాంపు ఆఫీస్ లా ఉపయోగిస్తున్నా. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నా'అని సీఎం తెలిపారు. బీఆర్ఎస్‌ను ఓడించి, బీజేపీకి డిపాజిట్ రాకుండా చేయాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు పిలుపునిచ్చారు. 75 శాతం మంది హిందువులు బీజేపీకి ఓటు వేయాలని బండి సంజయ్ అంటున్నారని, వారికి డిపాజిట్ దక్కపోతే హిందువులంతా బీజేపీకి వ్యతిరేకమని ఆయన అంగీకరిస్తారా? అని ప్రశ్నించారు. 8 ఎంపీ సీట్లలో గెలిపించినందుకు జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించడానికి కిషన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను కబళించడానికి హరీశ్‌రావు ఒక్క అడుగు దూరంలో ఉన్నారని సీఎం అన్నారు. మాగంటి గోపీనాథ్ మరణంపై బండి సంజయ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే తప్పకుండా చట్టం తనపని తాను చేసుకు పోతుందని తెలిపారు. మసీదులకు వెళ్లినప్పుడు ముస్లిం సంప్రదాయాలను పాటించాలని, ప్రధాని మోదీ సైతం టోపీలు పెట్టుకున్నారని, చాలా మంది బీజేపీ నేతలు టోపీలు పెట్టుకున్నారని సీఎం చెప్పారు.

# ఎవరెన్ని గిమ్మిక్కులు చేసినా గెలుపు మాగంటి సునీతదే

హైదరాబాద్

హైడ్రా గురించి గొప్పగా చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డికి దమ్ముంటే తన మంత్రులు అక్రమంగా కట్టుకున్న నిర్మాణాలను తొలగించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. 24 నెలల తన పాలన చూపించి ఓట్లు అడగాలన్నారు. పదేళ్ల కేసీఆర్ పరిపాలన.. రెండేళ్ల దుర్మార్గ పాలన మీ కళ్ల ముందే ఉందని, ప్రజలు చూసి తీర్పు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన రోడ్‌షోలో కేటీఆర్ మాట్లాడారు. ఏటీఎంలు, బ్యాంకుల ముందు అటెన్షన్ డైవర్షన్ చేసి సొత్తు దోచుకెళ్లే మాదిరి.. ఇప్పుడు భాజపా రంగంలోకి దిగిందని విమర్శించారు. చిల్లర పంచాయితీలు పెట్టి రేవంత్‌రెడ్డికి లాభం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని ప్రచారాలు, గిమ్మిక్కులు చేసినా గెలుపు మాగంటి సునీత, కేసీఆర్‌లదేనని స్పష్టం చేశారు.




**కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి?**

అన్ని వర్గాలను 24 నెలలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి హయాంలో హైదరాబాద్‌లో 36 ఫ్లైఓవర్లు కడితే.. రేవంత్ సర్కారు 36 గుంతలు కూడా పూడ్చలేదని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఒకసారి మోసం చేశారని.. మళ్లా మళ్లా మోసపోతే తప్పు మనది అవుతుందన్నారు.

**గత ముఖ్యమంత్రులు విజ్ఞతతో అభివృద్ధి చేశారు..**

పాతిక సంవత్సరాల్లో ఆరుగురు ముఖ్యమంత్రులు మారితే ఐదుగురు హైదరాబాద్ అభివృద్ధికి ఎంతో చేశారని కేటీఆర్ అన్నారు. 'హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు గట్టిగా ప్రయత్నం చేశారు. రాజోశేఖరరెడ్డి అభివృద్ధితోపాటు సంక్షేమం జోడించారు. రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేశారు. పదేళ్లు కేసీఆర్ పరిపాలించారు. తెలంగాణను ఎకానమిక్ గ్రోత్ ఇంజిన్‌గా మలిచారు. పల్లెలు, పట్టణాలు, నగర అభివృద్ధికి ఎంతో చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ ఏం చేశారో చెప్పాలి' అని ప్రశ్నించారు.

**ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తుంది..**

కాంగ్రెస్ పార్టీకి ఎన్టీఆర్ పేరు ఎత్తే నైతిక అర్హత లేదని కేటీఆర్ అన్నారు. విమానాశ్రయానికి ఉన్న ఎన్టీఆర్ పేరును తొలగించి రాజీవ్‌గాంధీ పేరు పెట్టింది కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ విగ్రహాలు పెడితే ఆయన ఆత్మ క్షోభిస్తుందని అన్నారు. ఎన్టీఆర్ విగ్రహాలను తాము ఖమ్మం, కూకట్‌పల్లి, మోతీనగర్‌లలో ఏర్పాటు చేశామని.. కాంస్య విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. పక్కాగా 14 నాడు ఇక్కడ ఎగిరేది గులాబీ జెండా అనే విషయం సీఎంకు కూడా అర్థమైందని పేర్కొన్నారు.

# ఆ మెడికోలకు ఊరట!

హైదరాబాద్

పీజీ వైద్యవిద్య ప్రవేశాల్లో స్థానికత అంశాన్ని తేల్చేందుకు శాపంగా మారిన 148, 149 జీవోల నుంచి 'ఆ ఎంబీబీఎస్' విద్యార్థులకు ఊరట దక్కనుంది. వాస్తవానికి ఈ జీవోల ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారినే స్థానికులుగా పరిగణిస్తారు. ఈ జీవోల ప్రకారం. అల్ ఇండియా కోటా కింద ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన విద్యార్థులంతా నాన్‌లోకల్ అవుతారు. ఆ మేరకు నీట్‌లో చక్కని ర్యాంకు సాధించి రాష్ట్రం ఆవల ఎయిమ్స్ తదితర ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన రాష్ట్ర విద్యార్థులంతా ఈ వివాదాస్పద జీవోల ప్రకారం స్థానికేతరులైపోయారు. ఇలాంటి విద్యార్థులకు త్వరలో ప్రారంభం కానున్న పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో అన్యాయం జరగనుందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. నీట్ పీజీలో ఆల్ ఇండియా స్థాయిలో సీటు లభించని, బయట రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారంతా ఈ జీవోల కారణంగా ఆందోళన చెందుతున్నారు. విచిత్రం ఏమిటంటే.. ఆల్ ఇండియా కోటాలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారంతా ఈ జీవోల ప్రకారం స్థానికులైపోయారు. ఇలాంటి వారంతా పీజీ వైద్య విద్యా ప్రవేశాల్లో స్థానిక కోటా కింద దరఖాస్తు చేసుకోవచ్చు. నిరుటి నుంచి పీజీ వైద్య ప్రవేశాల్లో ఈ పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటులో కలపి మొత్తం 3,179 పీజీ సీట్లున్నాయి. ఇందులో 1370 సీట్లు ప్రభుత్వ కాలేజీల్లో ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న పీజీ సీట్లలో 50 శాతం ఆల్ ఇండియా కోటాకు వెళ్తాయి. అంటే రాష్ట్ర విద్యార్థులకు మిగిలేది 685 సీట్లే. వీటిలోనే రాష్ట్ర విద్యార్థులతో పాటు ఆల్ ఇండియా కోటా కింద ఇక్కడ చదివిన రాష్ట్రేతర విద్యార్థులు కూడా పోటీపడుతుంటారు. కాగా ఆల్ ఇండియా కోటా కింద రాష్ట్రానికి చెంది ఇతర రాష్ట్రాల్లో వైద్యవిద్యను పూర్తి చేసిన విద్యార్థులు తమకు జరుగుతున్న అన్యాయంపై ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకొచ్చారు. పీజీ ప్రవేశాల్లో తమను స్థానికులుగా పరిగణించి, అడ్మిషన్స్‌లో అవకాశమివ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సర్కారు సానుకూలంగా స్పందించింది. కసరత్తు చేసి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని శాఖ ఉన్నతా?ధికారులను మంత్రి దామోదర ఆదేశించారు.

## కాలేజీల బంద్ విరమణ

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ నెల 3వ తేదీ నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. రూ.1,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సమాఖ్య కోరగా, ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేశామని, మరో రూ.600 కోట్లు నాలుగు రోజుల్లో విడుదల చేస్తామని, తర్వాత రూ.300 కోట్లు దశలవారీగా ఇస్తామని ప్రభుత్వం వెల్లడించింది. కాగా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం వేసిన కమిటీ నివేదికను త్వరితగతిన వచ్చేలా చూస్తామని, అవసరమైన సంస్కరణలు చేపడతామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేనపై తాము ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని, ఈ అంశాన్ని మీడియా వక్రీకరించి రాసిందని (సాక్షి కాదు) ఫతి అధ్యక్షుడు నిమ్మటూరి రమేశ్‌బాబు ఉప ముఖ్యమంత్రికి వివరణ ఇచ్చారు. కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించి ప్రతినెలా ఎంతో కొంత తప్పనిసరిగా విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్టు ఫతి నేతలు తెలిపారు.

## ఓట్ల కొనుగోళ్లే.. వారి వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

తాను కూడా అలాగే అధికార పీఠం దక్కించుకున్నానని రేవంత్ భావిస్తున్నారని.. ఈ ఉప ఎన్నికలో కూడా ప్రజలను రెచ్చగొట్టేలా అదే భాషను రేవంత్‌రెడ్డి ఉపయోగిస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తి. ఆయన ఇప్పటికే టీఆర్ఎసలో, బీజేపీలో, టీడీపీలో పని చేశారు. ఇప్పుడు కాంగ్రెసలో ఉన్నారు. ఇక ఆయన చేరాల్సిన పార్టీల్లో మజ్లిస్ మాత్రమే మిగిలి ఉంది. విచిత్రం కాకపోతే... ఆయన కాంగ్రెసలో చేరడమేంటి? పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కావడమేంటి? ఇప్పుడు సీఎం కావడమేంటి?.. గడిచిన రెండేళ్లలో ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఉంటే ప్రస్తుతం ఎన్నికల ప్రచారానికి రేవంత్‌రెడ్డి రావాల్సిన అవసరమే లేదు. అవును.. ఈ ఉప ఎన్నిక నా పార్లమెంటు సెగ్మెంటులో జరుగుతుండడం కూడా దానికి ఒక కారణం. గత లోక్‌సభ ఎన్నికల్లో నా సెగ్మెంటు కంటే ఇతర సెగ్మెంట్లలో ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్రంలో ప్రచారానికి వచ్చినప్పుడు వారితో వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుత ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి మొత్తం పరిపాలనను గాలికొదిలేసి ఇక్కడ ప్రచారం చేస్తున్నప్పుడు.. మేం కూడా పనిచేయాలి కదా! జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాస్మోపాలిటన్ ప్రాంతం. ఎన్నో కులాలు, మతాలు, ప్రాంతాలకు సంబంధించినవారు ఇక్కడ ఉన్నారు. సెంటిమెంటు పనిచేయదు. ఒక అపార్టుమెంటులో ఉన్నవాళ్లే ఎవరు ఎవరికి ఓటేస్తారో తెలియదు. సెంటిమెంటు పనిచేస్తుందనుకుంటే అది పగటి కలే. ముక్కోణపు పోటీయే. కాంగ్రెస్ పార్టీ ఇజ్జతే ముస్లింలు. వారి ఓట్లనే రేవంత్ నమ్ముకున్నరు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ నియోజకవర్గంలో బీజేపీ గెలువలేదు. కార్పొరేటర్‌గానీ, ఎమ్మెల్యేగానీ ఇక్కడ ఎప్పుడూ మాకు లేరు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏమీ చేయలేదని ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. బీజేపీకి అవకాశం ఇద్దామని అనుకుంటున్నారు. మీకు ఓటేస్తాంగానీ అధికారంలోకి ఎప్పుడొస్తారని ఓటర్లు మమ్మల్ని అడుగుతున్నరు. బీజేపీలో అందరం కలిసికట్టుగా పని చేస్తున్నాం. కాషాయజెండా ఎగరటం ఖాయం. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌గా పోటీ నడిచింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వర్సెస్ కాంగ్రెసగా ఉంది. ఇప్పుడు ముక్కోణపు పోటీ. ఈ పరిస్థితుల్లో వివిధ వర్గాల ఓట్ల చీలిక ఖాయం. మజ్లిస్ వైఖరి కూడా కీలకమే అవుతుంది. గత ఎన్నికల్లో మా అభ్యర్థి ఓడిపోయారన్న సానుభూతి కూడా మాకు అనుకూలంగా ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల పట్ల స్థానికుల్లో వ్యతిరేకత ఉంది. కాంగ్రెసకు మద్దతు ప్రకటించిన ఎంఐఎంపై ముస్లింలలోనే చాలామందిలో వ్యతిరేకత ఉంది. గతంలో పోలింగ్ సరళి పరిశీలిస్తే ముస్లింల ఓట్లు చీలిన సందర్భం లేదు. ఈసారి ఏమవుతుందో చూద్దాం. కాంగ్రెసకు 8 మంది ఎంపీలు ఉన్నరు. వాళ్లేం చేశారు? కేంద్ర ప్రభుత్వం, తెలంగాణకు గడచిన 12 ఏళ్లలో ఎన్ని వేల కోట్ల నిధులు ఇచ్చిందో గణాంకాలతో సహా పలుమార్లు వివరించాం. అయినా, పదేపదే నిరాధార ఆరోపణలు చేసేవారి పట్ల స్పందించడం వృథా. బీజేపీ ప్రాధాన్యతను తెలిపే అంశం ఇది. బీఆర్ఎస్, కాంగ్రెస్ గతంలో కలిసి పనిచేశాయి. కేసీఆర్ కూడా కాంగ్రెస్ నుంచి వచ్చిన వ్యక్తే. కేసీఆర్, రేవంత్‌లు ఇద్దరూ టీడీపీలో పనిచేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల డీఎన్ఏ ఒక్కటే. వారి విధానం ఒకటే. అయినా, వాళ్లే ఉల్టా మాట్లాడుతున్నరు. అవినీతి కేసుల్లో రేవంత్, బీఆర్ఎస్ నేతలను కొట్టినట్లు చేస్తరు కానీ చర్యలు ఉండవు. ఇది కూడా రాహుల్ ఆదేశాల మేరకే జరుగుతోంది.

## ఎక్కడ వెనుకబడి ఉన్నారు?



హైదరాబాద్

పరీక్షలపై ఇంటర్ బోర్డ్ ప్రత్యేక దృష్టి పెట్టింది. బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య క్షేత్రస్థాయి ఇంటర్ అధికారులతో రెండు రోజులుగా టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈసారి పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాలేజీల్లో పునఃశ్చరణ, విద్యార్థులు, అధ్యాపకుల హాజరును ఇక నుంచి రెగ్యులర్‌గా పర్యవేక్షించాలని అధికారులకు చెబుతున్నారు. వరుసగా క్లాసులకు హాజరవ్వని విద్యార్థులకు సంబంధించిన తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడాలని, కారణాలు తెలుసుకోవాలంటున్నారు. ఇంటర్ బోర్డ్ ప్రతీ కాలేజీని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తోంది. కాలేజీల్లోని కెమెరాలు బోర్డ్ ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేశారు. వీటిని పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా బోధన పద్ధతులు, హాజరు శాతాన్ని గమనిస్తున్నారు. మంచి ఫలితాలు సాధించిన కాలేజీలకు ఈసారి ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదన కూడా చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

**జేఈఈ, నీట్‌పై కూడా....**

ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు నీట్, జేఈఈపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నవంబర్ నెలాఖరు నుంచి మరింత పెంచాలని నిర్ణయించారు. అన్ని కాలేజీల్లోనూ అవసరమైతే ప్రత్యేక నిపుణులను కూడా ఏర్పాటు చేయా లని భావిస్తున్నారు. జాతీయ పోటీ పరీక్షలకు రూ.లక్షల్లో వెచ్చించాల్సిన అవసరం లేదని, ప్రభు త్వ ఇంటర్ కాలేజీల్లో మెరుగైన శిక్షణ ఇస్తామని తల్లిదండ్రులకు కాలేజీల సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. నీట్, జేఈఈ మెయిన్స్‌కు సన్నద్ధమయ్యే విద్యార్థులు ఏయే చాప్టర్లలో మెరుగ్గా ఉన్నారు? ఎందులో వెనుకబడి ఉన్నారు? అనే వివరాలను ప్రతీ కాలేజీ జిల్లా అధికారులకు పంపుతోంది. జిల్లా అధికార బృందం వీటిని విశ్లేషించి అవసరమైన సలహాలు ఇస్తోంది. దీని ఆధారంగా విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ ఇవ్వొచ్చని నిర్ణయించారు. నీట్, మెయిన్స్‌కు అవసరమైన మెటీరియల్ రూప కల్పనలోనూ అధికారులు ఈసారి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కొన్నేళ్లుగా వస్తున్న ప్రశ్నల నమూనాలను నిశితంగా పరిశీలించి, వాటి ఆధారంగానే మాదిరి ప్రశ్నపత్రాలు, మెటీరియల్ రూపొందించినట్టు అధికారులు చెబుతున్నారు.

బిజినెస్

# బంగారం పతనానికి బ్రేక్

గత రెండు రోజులుగా స్థిరంగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలకు ఇవాళ ఒక్కసారిగా బ్రేక్ పడింది. బులియన్ మార్కెట్‌లో నేడు పసిడి, వెండి ధరలు అమాంతం పెరిగాయి. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ డిమాండ్ వంటి అంశాల నేపథ్యంలో నేడు లోహాల మార్కెట్‌లో పెరుగుదల ట్రెండ్ కనిపించింది. కొనుగోలుకు సిద్ధమవుతున్న వారికి ఈ పెరుగుదల కొంత నిరాశను కలిగించే అంశంగా చెప్పవచ్చు. ముఖ్యంగా, స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధరలు నేడు భారీగా పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర ఏకంగా రూ.430 పెరిగి, రూ.1,21,910 వద్ద స్థిరపడింది. శుభకార్యాలు, పెట్టుబడుల కోసం స్వచ్ఛమైన బంగారాన్ని కొనుగోలు చేసే వారికి ఇది చెప్పుకోదగిన పెరుగుదల. నిన్నటితో పోలిస్తే పెరిగిన ఈ ధరలు మార్కెట్‌లో మళ్లీ కొత్త జోష్‌ను నింపాయి. ఇక, ఆభరణాల తయారీలో ఎక్కువగా ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధరలు కూడా అదే స్థాయిలో పుంజుకున్నాయి. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర నేడు రూ.400 పెరగడంతో, మార్కెట్‌లో దీని తాజా ధర రూ.1,11,750గా నమోదైంది. సాధారణంగా, ఆభరణాలను కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ ధరల పెరుగుదల నేరుగా ప్రభావం చూపుతుంది. గత రెండు రోజుల్లో తగ్గిన ధరలు మళ్లీ పెరగడంతో, మార్కెట్‌లో నిన్నటి ఉత్సాహం ఈ రోజు కనిపించలేదు. బంగారంతో పాటు, పారిశ్రామిక లోహంగా ప్రాచుర్యం



పొందిన వెండి ధర కూడా నేడు దూసుకుపోయింది. కేజీ వెండి రేటు ఏకంగా రూ.1,000 పెరిగి, ప్రస్తుతం మార్కెట్‌లో రూ.1,64,000కు చేరుకుంది. మొత్తం మీద, గత రెండు రోజుల క్షీణత తరువాత నేడు పసిడి, వెండి ధరల్లో ఈ విధమైన పెరుగుదల నమోదు కావడం మార్కెట్‌లో ఆసక్తిని పెంచుతోంది. రాబోయే రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింత పెరుగుతాయా, లేక మళ్లీ తగ్గుముఖం పడతాయా అనే అంశంపై మార్కెట్ వర్గాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి.

## 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన ఎస్‌బీఐ




ఇటీవలి సెప్టెంబర్ త్రైమాసికంలో ఊహించిన దానికంటే ఎక్కువ లాభాలు సాధించిన ప్రభుత్వ రంగ దిగ్గజం ఎస్‌బీఐ కొత్త మైలురాయిని చేరుకుంది. బ్యాంకు తొలిసారి 100 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ మార్కును దాటింది. మన కరెన్సీలో ఇది రూ. 8.86 లక్షల కోట్లకు సమానం. ఈ ఏడాది పండుగ సీజన్ సందర్భంగా రిటైల్ కొనుగోళు పెరగడంతో మెరుగైన క్రెడిట్ వృద్ధి నమోదైంది. ఇదే సమయంలో సెప్టెంబర్ నాటికి రూ. 44.20 లక్షల కోట్ల అడ్వాన్సులు, రూ. 55.92 లక్షల కోట్ల డిపాజిట్లతో కలిపి రూ. 100 లక్షల కోట్ల వ్యాపార మార్కును ఎస్‌బీఐ చేరుకుంది. మార్కెట్ క్యాప్ పరంగా దేశీయంగా 228 బిలియన్ డాలర్ల(రూ. 20.21 లక్షల కోట్ల)తో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 170 బిలియన్ డాలర్ల(రూ. 15 లక్షల కోట్ల)తో రెండో స్థానంలో ఉన్నాయి. ఇక, భారతీ ఎయిర్‌టెల్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ 100 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ మార్కెట్ విలువను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా మొదటి ఆరు అతిపెద్ద కంపెనీల్లో మూడు బ్యాంకులే ఉండటం గమనార్హం.

## అదరగొట్టిన ఎల్ఐసీ




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ ప్రభుత్వ రంగ దిగ్గజం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 10 శాతం వృద్ధితో రూ.10,053 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికం లోని రూ.7,620.86 కోట్ల లాభాలతో పోల్చితే ఏకంగా 32 శాతం వృద్ధి చోటు చేసుకోవడం విశేషం. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎల్ఐసీ నికర ప్రీమియం ఆదాయం 5.5 శాతం పెరిగి రూ.1.26 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మొత్తం ఆస్తుల విలువ (ఎయుఎం) 3.31 శాతం పెరిగి రూ.57.23 లక్షల కోట్లకు చేరింది.గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఏకంగా రూ.10,884 కోట్లకు పెరిగింది. ఇది గతేడాది ఇదే సమయంలో రూ.7,566 కోట్లుగా ఉంది. ఇదే సమయంలో రూ.60,179 కోట్లుగా ఉన్న రెన్యూవల్ ప్రీమియం.. గడిచిన క్యూ2లో రూ.65,320 కోట్లుగా నమోదయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో 16 శాతం వృద్ధితో రూ.21,040 కోట్లుగా నమోదయ్యింది. మొత్తం ప్రీమియం ఆదాయం 5 శాతం పెరిగి రూ.2,45,680 కోట్లకు చేరింది. సంస్థ మొత్తం వ్యయాలు 12.74 శాతం నుంచి 11.28 శాతానికి తగ్గాయి.

# ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ జీతం ట్రిలియన్ డాలర్లు

కార్పొరేట్ చరిత్రలోనే ఎలన్ మస్క్ సంచలనం సృష్టించారు. అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా ఆయన రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదించారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. కంపెనీకి చెందిన షేర్‌హోల్డర్లలో 75 శాతం ఓట్లు ఆయనకు అనుకూలంగా వచ్చాయి. వార్షిక కంపెనీ మీటింగ్‌లో మస్క్ జీతంపై నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రపంచ కుబేరుడైన మస్క్.. ఇప్పుడు తన సంపదను మరింత పెంచుకోనున్నారు. అయితే రాబోయే పదేళ్లలో ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా మార్కెట్ వాల్యూ ఆయన మరింత పెంచాల్సి ఉంటుంది. ఒకవేళ షేర్‌హోల్డర్లు అనుకున్నట్లు మస్క్ తన లక్ష్యాలను సాధిస్తే, అప్పుడు ఆయనకు లక్షల సంఖ్యలో షేర్లు కలిసిరానున్నాయి.మరీ భారీగా జీతాన్ని ఇవ్వడం పట్ల విమర్శలు వచ్చాయి. కానీ టెస్లా బోర్డు మాత్రం సీఈవో మస్క్‌కు అండగా నిలిచింది. ఒకవేళ ఆయన జీతాన్ని ఆమోదించకుంటే, అప్పుడు ఆయన ఈ కంపెనీ వదిలి వెళ్లే అవకాశాలు ఉన్నట్లు బోర్డు భయాందోళనకు గురైంది. ప్రస్తుతం ఉన్న దశలో మస్క్‌ను వదులుకోలేమని టెస్లా బోర్డు చెప్పింది. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో ఉన్న మస్క్ తన జీతం విషయం తెలియగానే ఆయన సంతోషాన్ని ఆపుకోలేకపోయారు. టెస్లాలో ఇది కొత్త అధ్యాయం మాత్రమే కాదు, ఇదో




కొత్త చరిత్ర అవుతుందన్నారు. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టార్గెట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

స్పోర్ట్స్

## భారత పేసర్ల జోరుకు తలొగ్గిన సఫారీలు..

# పంత్ సేనకు భారీ ఆధిక్యం!

రెండో అనధికారిక టెస్టులో భారత 'ఏ' జట్టు పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో ధ్రువ్ జురెల్(132 నాటౌట్) శతకంతో కోలుకున్న టీమిండియాను పేసర్లు గట్టెక్కించారు. ప్రసిధ్ కృష్ణ(3-35), ఆకాశ్ దీప్(2-28)లు నిప్పులు చెరగగా దక్షిణాఫ్రికాను 221కే ఆలౌట్ చేసి టీమిండియా ఆ తర్వాత భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. రెండోరోజు ఆట ముగిసే సరికి ఓపెనర్ కేఎల్ రాహుల్( 26 నాటౌట్), నైట్‌వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్‌లు క్రీజులో ఉన్నారు. 3 వికెట్ల నష్టానికి 73 రుగులు చేసిన పంత్ బృందం ఆధిక్యం 112 పరుగులకు చేరింది. సంచలన ఆటతో మొదటి అనధికారిక టెస్టును హస్తగతం చేసుకున్న భారత ఏ జట్టు రెండో మ్యాచ్‌లోనూ పటిష్ట స్థితిలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో టాపార్డర్ విఫలమైనా.. ధ్రువ్ జురెల్(132 నాటౌట్) సూపర్ సెంచరీతో ఆదుకోగా.. భారత పేసర్లు వికెట్ల వేటతో సఫారీలను హడలెత్తించారు. ప్రసిధ్ కృష్ణ(3-35), ఆకాశ్ దీప్(2-28)లు చెలరేగగా.. సీనియర్ టీమ్ సారథి తెంబా బవుమా(0)



డకౌట్‌గా వెనుదిరిగాడు. టాపార్డర్ కుప్పకూలినా కెప్టెన్ ఎంజే అకెర్‌మన్(134) టీమిండియా పేసర్లను దీటుగా ఎదుర్కొని అద్భుత శతకంతో రాణించాడు. కానీ, అతడికి సహకారం అందించేవారు కరువవ్వడంతో 221కే ఆలౌటయ్యింది.

### జురెల్ ఒంటరి పోరాటంతో

తొలి ఇన్నింగ్స్‌లో సఫారీ పేసర్ టియాన్ వాన్ వురేన్ (4-54) ధాటికి భారత ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేశారు. భారీ స్కోర్లు చేస్తారనుకుంటే కేఎల్ రాహుల్(19), కెప్టెన్ రిషభ్ పంత్(24)లు నిరాశపరచగా.. జట్టును గట్టెక్కించే బాధ్యతను భుజాన వేసుకున్న జురెల్ గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు. 119-6తో ఆలౌట్ అంచున నిలిచిన జట్టు ఆపద్భాదంవుడి పాత్ర పోషించిన జురెల్ టెయిలెండర్లు కుల్దీప్ యాదవ్(20), మహమ్మద్ సిరాజ్(15)లతో విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పాడు. అయితే ప్రసిధ్ కృష్ణ(0)ను ఔట్ చేసిన వురేన్ 255 వద్ద భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

## మొహ్సిన్ నఖ్వీ ద్వంద్వ పాత్ర.. ఫిర్యాదు చేయనున్న బీసీసీఐ.. అదే జరిగితే ఏసీసీకి కొత్త ఛైర్మన్..!

ఆసియా కప్ ముగిసి దాదాపు ఆరువారాలు గడిచింది. ఇంకా ట్రోఫీని ఏసీసీ భారత జట్టుకు అప్పగించలేదు. సెప్టెంబర్ 28న సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు దుబాయి ఇంటర్‌నేషనల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో పాక్‌ను ఐదు వికెట్ల తేడాత ఓడించి.. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్‌ను సాధించింది. అయితే, మ్యాచ్ తర్వాత ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నది. క్రికెట్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేశాయి. పీసీబీ ఛైర్మన్, పాక్ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకునేందుకు భారత జట్టు నిరాకరించింది. దాంతో ఏసీసీ అధ్యక్షుడుగా నఖ్వీ తానే ట్రోఫీని ఇస్తానని భీష్మించారు. టీమిండియా అందుకు నిరాకరించడంతో ఆయన ట్రోఫీని హోటల్‌కు తీసుకు వెళ్లడం వివాదాస్పదమైంది. అయితే, నఖ్వీ ద్వంద్వ పాత్ర వివాదానికి దారి తీసింది. టెలికాం ఆసియా స్పోర్ట్స్‌లోని ఓ నివేదిక ప్రకారం.. దుబాయిలో జరుగనున్న ఐసీసీ క్రికెట్ బోర్డు సమావేశంలో బీసీసీఐ మొత్తం సమస్యను లేవనెత్తబోతున్నది. మొహ్సిన్ నఖ్వీపై ఆరోపణల జాబితాను బీసీసీఐ సిద్ధం చేసింది. ఆయన అనర్హతను ప్రశ్నించే తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ పదవి, క్రీడా పరిపాలన పదవి రెండింటిని ఒకేసారి కలిగి ఉండడం ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించడమేనని బీసీసీఐ పేర్కొంటున్నది. అయితే, ఆసియా కప్ ట్రోఫీ అప్పగింతపై ఇంకా పరిస్థితి అస్పష్టంగానే ఉన్నది. ఈ విషయంపై ఇప్పటికే ఏసీసీకి అధికారిక లేఖ పంపామని.. ఇప్పటి వరకు స్పందన రాలేదని బీసీసీఐ దేవజిత్ సైకియా ఇటీవల వెల్లడించారు. శుక్రవారం




జరిగే ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ అధికారికంగా ఈ విషయాన్ని లేవనెత్తుతుందని పలు నివేదికలు తెలిపాయి. ట్రోఫీని పంపడంలో ఆలస్యంపై బోర్డు తీవ్రంగా పరిగణిస్తున్నది. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని.. సంస్థాగత పారదర్శకతకు విరుద్ధంగా ఉందని సైకియా పేర్కొన్నారు. పాకిస్తాన్ సైనిక చర్యలు ముగ్గురు ఆఫ్ఘన్ దేశీయ క్రికెటర్లు మరణించిన తర్వాత పాక్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య సంబంధాలు ఇటీవల క్షీణించాయి. తర్వాత పాక్‌లో జరుగనున్న ముక్కోణపు సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్ వైదొలిగింది. ఆసియా కప్ ముగిసిన తర్వాత భారత జట్టు మైదానంలోనే ఉండిపోయింది. కప్ లేకుండానే సంబరాలు చేసుకుంది. ట్రోఫీని అందించేందుకు నఖ్వీ వేదికపై చేరుకున్న సమయంలో భారత ఆటగాళ్లు స్పందించలేదు. దాంతో నఖ్వీ ట్రోఫీతో హోటల్‌కు వెళ్లిపోయాడు. ఆ తర్వాత టీమిండియా ట్రోఫీ, మెడల్స్ లేకుండానే భారత్‌కు వచ్చింది. ఇలా జరుగడం క్రికెట్ చరిత్రలోనే తొలిసారి. భారత్-పాక్ క్రికెట్ సంబంధాలు మరింత దెబ్బతీయడమే కాకుండా.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాజాగా ఐసీసీ బోర్డు సమావేశం జరుగుతుండడంతో బీసీసీఐ అధికారికంగా ఈ సమస్యను లేవనెత్తనున్నది. ఈ అంశం ఆసియా కప్ ట్రోఫీని తిరిగి ఇవ్వడంతో పాటు మొహ్సిన్ నఖ్వీ ద్వంద పాత్రలపై సైతం దృష్టి సారించే అవకాశం ఉంది. ఐసీసీ తీవ్రంగా పరిగణిస్తే రాబోయే రోజుల్లో ఏసీసీలో కీలక మార్పులు జరుగనున్నాయి.

## 'గిల్ కోసం బలి.. సంజూను కాదని జితేశ్ శర్మను అందుకే ఆడిస్తున్నారు'

ఆసియా కప్-2025 సందర్భంగా భారత టీ20 జట్టులోకి శుబ్‌మన్ గిల్ తిరిగి వచ్చిన నాటి నుంచి సంజూ శాంసన్ చిక్కుల్లో పడ్డాడు. గిల్ గైర్హాజరీలో దాదాపు ఏడాది పాటు ఓపెనర్‌గా అదరగొట్టిన ఈ కేరళ బ్యాటర్‌కు ఇప్పుడు తుదిజట్టులో చోటే కరువయ్యే పరిస్థితి నెలకొంది. ఒకవేళ ప్లేయింగ్ ఎలెవన్‌కు ఎంపికైనా.. ఏ స్థానంలో బ్యాటింగ్‌కు రావాలో ఆఖరి నిమిషం వరకు తనకే తెలియని దుస్థితి. ఆస్ట్రేలియా తాజా పర్యటన లో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో సంజూ ను వన్‌డౌన్‌లో ఆడించారు. అయితే, ఈ స్థానంలో సంజూ దారుణంగా విఫలమయ్యాడు. కేవలం రెండు పరుగులే చేసి నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. ఈ క్రమంలో మూడో టీ20 నుంచి సంజూను తప్పించిన యాజమాన్యం అతడి స్థానంలో మరో వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మకు చోటు కల్పించింది. ఏడో స్థానంలో వచ్చిన జితేశ్ 13 బంతుల్లో 22 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇక నాలుగో టీ20లో మాత్రం కేవలం మూడే పరుగులు చేసి నిష్క్రమించాడు. ఇదిలా ఉంటే.. ఆసీస్‌తో నాలుగో టీ20లో టీమిండియా మేనేజ్‌మెంట్ మరో ప్రయోగం చేసింది. ఆల్‌రౌండర్ శివం దూబేను మూడో స్థానంలో పంపింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్.. గిల్, సంజూ, జితేశ్‌లతో పాటు యశస్వి జైస్వాల్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. "ఒకవేళ సంజూ శాంసన్ తుదిజట్టులో ఉంటే బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండదు. అయితే, వైస్ కెప్టెన్ హోదాలో శుబ్‌మన్ గిల్ అన్ని మ్యాచ్‌లు ఆడటం ఖాయం. అందుకే సంజూను పక్కనపెట్టారు. ఇక ఐదు లేదంటే ఆరో స్థానంలో ఫినిషర్‌గా.. సంజూ కంటే జితేశ్ మెరుగు అని భావించి అతడి వైపు మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతోంది. గిల్ కాబోయే కెప్టెన్ కాబట్టి సంజూకు ఇక స్థానం దక్కకపోవచ్చు. ఏదేమైనా సంజూ రికార్డు అద్భుతంగా ఉంది. 150కి పైగా స్ట్రైక్‌రేటుతో అతడు పరుగులు రాబట్టాడు. కానీ ఇప్పుడు ఏ స్థానంలో ఎవరు బెటర్ అన్న అంశం ఆధారంగానే జట్టును ఎంపిక చేస్తున్నారు కాబట్టి సంజూకు అవకాశం దక్కడం లేదు. గిల్ టీ20లలో మరీ అంత తీసిపారేసే బ్యాటరేమీ కాదు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా మెరుగ్గా ఆడుతున్నాడు. కానీ అంతర్జాతీ య ఫార్మాట్లోనే విఫలమవుతున్నాడు. భారీ ఇన్నింగ్స్ ఆడితే తప్ప అతడిపై విమర్శలు ఆగవు.




### సంజూతో పాటు జైసూ జట్టులోకి!

అప్పుడే సంజూ, యశస్వి జైస్వాల్ గురించి ఎవరూ మాట్లాడరు. సౌతాఫ్రికాతో స్వదేశంలో టీ20 సిరీస్‌లో గిల్‌కు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఓపెనింగ్ స్థానంలో సంజూ, జైసూ జట్టులోకి రావొచ్చు. వీరిద్దరు గనుక మరోసారి నిరూపించుకుంటే.. వరల్డ్‌కప్ రేసులో తప్పక ఉంటారు" అని కైఫ్ అభిప్రాయపడ్డాడు. కాగా ఆసీస్‌తో నాలుగు టీ20లలో కలిపి గిల్ కేవలం 103 పరుగులు రాబట్టాడు. ఈ సిరీస్‌లో భారత్ 2-1తో ముందంజలో ఉండగా.. ఇరుజట్ల మధ్య నిర్ణయాత్మక శనివారం నాటి ఐదో టీ20కి గబ్బా వేదిక.



# ప్రేమ అంటే సంకెళ్లు కావు.. గాయమైన మనసును..

ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటనకు రష్మిక మందన్నాకు జాతీయ అవార్డు రావాల్సిందే! నిన్నటివరకు ఇది అల్లు అరవింద్ మాట.. కానీ, ఈ సినిమా చూశాక చాలామందిదీ ఇదే మాట! రష్మికకు అవార్డు ఇచ్చి తీరాల్సిందే.. అంత అద్భుతంగా నటించింది అని కొనియాడుతున్నారు. రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన మూవీ ది గర్ల్‌ఫ్రెండ్. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు (నవంబర్ 7న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా ఓ లవ్ లెటర్ రాసింది. అమ్మాయిలందరికీ దాన్ని అంకితమిచ్చింది. అందులో ఏముందంటే.. స్త్రీగా ఎదుగుతున్న అమ్మాయిలందరికీ నా ప్రేమలేఖ.. 'నీకేం తెలుసు?' అన్న ప్రశ్న ఎదుర్కొనే ప్రతి అమ్మాయి 'తనకేం కావాలో బాగా తెలుసు' అనే స్థాయికి చేరుకుంటుంది. ఈ జర్నీ చిన్నదేమీ కాదు.

ప్రేమ అంటే బంధీ అవడం కాదు

నువ్వు ఎంతోదూరం వచ్చావ్.. ఇప్పటికైనా నిన్ను నువ్వు ప్రేమించు, నిన్ను చూసి నువ్వు గర్వపడు. ఇలాంటి అమ్మాయిలకు అండగా నిలబడిన అబ్బాయిలు.. మీ ప్రేమ వల్లే తాను ఇంత ధైర్యంగా నిలబడగలిగింది. ప్రేమలో ఎవరూ మాట్లాడని విషయాల గురించి ఈ సినిమా చర్చిస్తుంది. ప్రేమ అంటే హద్దులు గీసుకుని బంధీ అవడం కాదు, స్వేచ్ఛగా జీవించడం.. ఎన్ని గాయాలైనా సరే.. మనసును తేలిక చేసుకుని ధైర్యంగా ముందుకు సాగడం.

మిమ్మల్ని మీరు ప్రేమించండి

నా ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాను. ఈ సినిమా మీ మనసును తాకుతుందని, మీ బలాన్ని మీకు గుర్తు చేస్తుందని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీరు ప్రేమిస్తారని అనుకుంటున్నాను. అదే గనక నిజమైతే నా ఆశయం నెరవేరినట్లే! నిశ్శబ్దాన్ని చీల్చుకుని ధృడసంకల్పంతో ముందడుగు వేసేవారికి.. వారిని వెన్ను తట్టి ప్రోత్సహించే వారికోసమే నా ఈ ప్రేమలేఖ అని ట్వీట్ చేసింది. ఈ లవ్ లెటర్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.




# మలయాళంలో ఎంట్రీ ఇస్తున్న అనుష్క

## 'కథనార్' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ భామ అనుష్క శెట్టి మలయాళం ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కథనార్ ఈ సినిమాకు రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ నిర్మిస్తున్నాడు. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం రాబోతుండగా.. ఈ చిత్రంలో జయసూర్య, ప్రభుదేవ, ప్రేమదేశం వినీత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే నేడు అనుష్క శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం అనుష్క ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ చిత్రంలో అనుష్కా నీలా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది.




## 'ది ఫ్యామిలీ మ్యాన్-3' యాక్షన్ ట్రైలర్ విడుదల

'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు చాలామంది అభిమానులు ఉన్నారు. తొలి సిరీస్ 2019లో విడుదల కాగా.. రెండో సీజన్ 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, మూడో సీజన్ నవంబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-3 ట్రైలర్ విడుదల చేశారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్‌లో మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు జోడీగా ప్రియమణి నటించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగులో కూడా విడుదల కానుంది.

## 'ఓజీ' దర్శకుడితో సచిన్ టెండూల్కర్



పవన్ కళ్యాణ్‌తో ఓజీ తెరకెక్కించి బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు దర్శకుడు సుజిత్. ప్రస్తుతం ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. అయితే సుజిత్ మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీరిద్దరూ కలిసి ఒక యాడ్ కోసం పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ యాడ్‌లో సచిన్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. సుజిత్ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. సుజిత్ ప్రస్తుతం నానితో ఒక సినిమాను తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం బ్లడీ రోమియో అనే టైటిల్‌తో రాబోతున్నట్లు సమాచారం. నాని సరసన పూజా హెగ్డే నటించనున్నట్లు తెలుస్తోంది.



# అన్నా.. హీరోయిన్ సైజ్ తెలీదు, కానీ మాకైతే రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో..

చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాలు, సీరియల్స్ చేసిన రోహన్ చ90'%ం% వెబ్ సిరీస్‌తో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చాడు. తన టాలెంట్‌కు ఫిదా అయిన దర్శకనిర్మాతలు రోహన్ కోసం మంచి పాత్రలు ఆఫర్ చేస్తున్నారు. అలా వెబ్ సిరీస్‌లు, సినిమాలతో ఫుల్ బిజీ అయ్యాడు రోహన్ రాయ్. అతడు కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం ద గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో. తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన ఈ మూవీ నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథపై నమ్మకంతో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ వేశారు. సినిమా చూసినవాళ్లంతా కూడా బాగుందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. దీంతో మూవీ హిట్టు కొట్టేసినట్లేనని చిత్రయూనిట్ ఫిక్సయిపోయింది. ఈ క్రమంలో నటుడు రోహన్ కల్ట్ బొమ్మ ఇచ్చామని తొడ కొట్టి మరీ చెప్పాడు. విజయ్ దేవరకొండ అన్నా.. నా సైజ్ ఎస్.. హీరోయిన్ సైజ్ తెలీదు. మా మొత్తం టీమ్‌కు రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో.. మేమందరం నీ దగ్గరికి వస్తున్నాం అని స్పీచ్ ఇచ్చాడు.

నీ అభిమానిని: విజయ్ దేవరకొండ

ఇది హీరో విజయ్ దేవరకొండ కంటపడింది. రోహన్.. నీకేది కావాలంటే అది తీసుకో.. చ90'%ం%: ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ చూసినప్పటి నుంచి నీకు అభిమానిగా మారిపోయాను. త్వరలోనే కలుద్దాం. ప్రీవెడ్డింగ్ షో మూవీ సక్సెస్ అయినందుకు టీమ్ మొత్తాన్ని అభినందిస్తున్నా అంటూ ట్వీట్ చేశాడు. ఇటీవల తెలుగు యూట్యూబర్ మౌళి హీరోగా నటించిన లిటిల్ హార్ట్స్ కూడా ఘన విజయం సాధించింది. ఆ సమయంలో హీరో విజయ్.. వారిని అభినందిస్తూ రౌడీ షర్ట్స్ బహుమతిగా ఇచ్చాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.